# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 05, డిసెంబర్ 2022 | 16 పేజీలు





## తెలంగాణకు టిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

ఎమ్మెల్సీ కవిత

# గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు..
# సన్నాహాలు

2లో...

### హరితహారం మొక్కలు పెంపకం

నడిగూడెం, ప్రభాతవార్త

గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు, మొక్కల పెంపకానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నర్సరీల ఏర్పాటుకు గాను గతంలో ప్రభుత్వ స్థలాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఒకవైపు ఈజీఎస్ సిబ్బంది, మరో వైపు మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, నర్సరీల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారు. స్థలాన్ని చదును చేసి మొక్కల పె ంపకానికి సిద్ధం చేస్తున్నారు. 2015, జూలై 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటి వరకు 8 విడతలుగా హరితహారం కార్యక్రమాన్ని పూర్తిగావించారు. 9వ విడత హరితహారం 2023, జూలై, ఆగస్టు మాసాల్లో ప్రారం భించనున్నారు. ఈ మేరకు న ర్సరీల్లో



మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక్క నర్సరీలో 100 రకాల మొక్కలు పెంచాలి. ప రిస్థి తు ల దృష్ట్యా

అసౌకర్యాల నడుమ పంచాయతీ కార్యాలయం →



# నిధులలేమితో..
# అరిగోస

### ఆవాస గ్రామాల్లో అవస్థలు
### ఆత్మహత్యే శరణ్యమంటున్న సర్పంచ్‌లు
### పట్టించుకోని పాలకులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో సుమారుగా 84 గ్రామ పంచాయతీలు ఆవాస గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో 300 జనాబా దాటిలేని గ్రామాలు సైతం ఉన్నాయి. సదరు గ్రామాలకు ప్రతీ నెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి 15వ ఆర్థిక సంఘం నిధులతో కలిపి సుమారుగా రూ.50 వేలు దాటని పరిస్థితులు ఉన్నాయి. ఇటువంటి గ్రామ పంచాయతీలు సైతం కచ్చితంగా ట్రాక్టర్లను కొనుగోలు చేయాలని, డస్ట్‌బిన్‌లు ఖరీదు చేయడంతో పాటు పారిశుద్య కార్మికులకు ప్రతీ నెల వేతనాలు చెల్లించాల్సిందేనని జిల్లా అధికారుల నుండి ఆదేశాలు

**గుండాల, ప్రభాతవార్త :** పరిపాలనా సౌలభ్యంలో భాగంగా ఆవాస గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ పరిపాలనకు శ్రీకారం చుట్టి ఏండ్లు గడిచిపోతున్నా నిధులలేమి వెంటాడుతూనే ఉంది. వాస్తవంగా నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డ ఆవాస గ్రామాలకు ప్రజల మౌలిక సదుపాయాల నిమిత్తం జనాబా ప్రాతిపధిక మీద గ్రామ పంచాయతీలకు విడుదలయ్యే నిధులతో పాటు అదనంగా మారో రూ.5 లక్షల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆవాస గ్రామాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడి నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నికై నాలుగేళ్లు గడిచిపోతున్నా జనాభా ప్రాతిపదిక మీద వచ్చే నిధులు తప్ప ప్రజల మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధుల జాడ కనుమరుగైంది. 2లో...

2లో...

### మండలంలో 56 పాఠశాలలు
### 5732 మంది విద్యార్థుల నమోదు
### ఆధార్ లేని వారు 177 మంది



విద్యార్థులకు

# ఆధార్ ఏదీ?



చిట్యాల రూరల్, ప్రభాతవార్త

విద్యార్థుల సంఖ్య పక్కాగా తెలుసుకోవడం, వారు ఎక్కడ ఏ పాఠశాలలో చదువుతున్నారు అనే విషయాలు ఒక్క క్లిక్‌తో తెలుసుకోవడానికి ప్రభుత్వం కొంత కాలంగా చైల్డ్ ఇన్ఫోను నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ప్రతి విద్యార్థి ఆధార్ నెంబర్ తప్పనిసరి. అయితే విద్యార్థులకు ఆధార్ లేకపోవడం సమస్యగా మారింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్ర స్తుతం విద్యాశాఖ ఆధ్వర్యంలోనే ఆ ధార్ నమోదు చేపడుతున్నారు. ఇది కూడా పనూర్తి స్థాయిలో అ వ ం ల ం కావడం

2లో..

### కొండాపూర్‌లో నాణ్యత లేకుండా సిసి రోడ్ల నిర్మాణం




## టీకా వికటించి బాలుడు మృతి

### వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే అంటూ బాధితులు రోడ్డుపై రాస్తారోకో




నూతనకల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త: టీకా వికటించడంతోనే బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎడవల్లి లో ఆదివారం చోటుచేసుకుంది బాధితులు స్థానికులు తెలిపిన వివరాల

# ఘోర రోడ్డు ప్రమాదం

### తండ్రి, కొడుకు మృతి
### కూతురు పరిస్థితి విషమం
### చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలింపు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ఎన్‌టిఆర్‌నగర్ సమీపంలో జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి చెందగా కూతురి పరిస్థితి విషమంగా ఉంది. నేరేడుచర్ల ఎస్‌ఐ నవీన్‌కుమార్ వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంకు చెందిన పిల్లలమర్రి సత్యనారాయణ (40), కూతురు కావేరి(14), కుమారుడు జశ్వంత్ (12)లతో





# విద్యార్థులకు ఆధార్ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి..)

లేదు. చిట్యాల మండల కేంద్రంలోని మూడు సంవత్సరాల క్రితం ఎమ్మార్వో కార్యాలయాల్లో శాశ్వత ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రెండేళ్లుగా మూలకు చేరడంతో యంత్రాల్లో సాంకేతిక సమస్యలు వచ్చాయి. దీంతో మండలంలో ఆధార్ కేంద్రం పనిచేయడం లేదు. ఇచ్చిన పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో కొత్త ఆధార్ నమోదు, నవీకరణకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

**నవీకరణకు అవకాశం:**

ప్రతి పదేళ్లకు ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేసుకోవాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రజలు నవీకరణ చేసుకుంటున్నారు. విద్యార్థుల ఆధార్ నవీకరణ భాద్యతను విద్యాశాఖ నిర్వహిస్తోంది. కొత్త ఆధార్ నమోదుతో పాటు పిల్లలందరి ఆధార్ నవీకరణ చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి వంద శాతం నమోదుకు చర్యలు తీసుకుంటున్నారు. ఐదేళ్ల వయస్సు నిండిన చిన్నారులందరి వేలిముద్రలు ఫోటోలు నవీకరిస్తున్నారు.

**177 మంది విద్యార్థులు దూరం:**

సాధారణంగా పాఠశాలల్లో నమోదైన విద్యార్థుల సంఖ్య ఆధారంగానే ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు, ఉపాధ్యాయుల నియామకం, మధ్యాహ్న భోజన పథకం, యూనిఫామ్ వంటివి అందిస్తుంది. మండలంలో 177 మంది విద్యార్థులు ఆధార్ లేనట్లు విద్యాశాఖ లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తం 56 ఉండగా 2022-23 విద్యా సంవత్సరానికి 5732 మంది చదువుతున్నారు. 177 మంది విద్యార్థులకు ఆధార్ లేకపోవడతో వీరందరి వివరాలు చైల్డ్ ఇన్ఫోలో నమోదు కాలేదు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన తల్లిదండ్రులు కావడంతో వారిలో అవగాహన ఉండడం లేదు. ఫలితంగా ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు, వసతి గృహాల్లో చేరేందుకు తిప్పలు పడుతున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**చర్యలు చేపడతాం: కూకుట్ల నర్సింహ, ఎంఈవో, చిట్యాల**

పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయాలి. ఆయా పాఠశాలలు వివరాలను చైల్డ్ ఇన్ఫోలో పొందుపరచాలని ఆదేశాలిచ్చాం. అయినా కొన్ని పాఠశాలల్లో చేపట్టడం లేదని తెలిసింది. మండలంలో వీలైనంత వరకు ఆధార్ నమోదు పూర్తి చేసేలా చర్యలు చేపడతాం.

# నిధులలేమితో అరిగోస

(మొదటి పేజీ తరువాయి..)

ఉండడంతో అప్పుసప్పు చేసి పరిపాలన వ్యవస్థను కొనసాగించాల్సిన దుస్తితి నెలకొన్నదని పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు. మండలంలోని బుజ్జబావి, పాచిల్ల, వంగాల ఆవాస గ్రామాలను నూతన గ్రామ పంచాయతీల పరిపాలనకు శ్రీకారం చుట్టినా కేవలం వంగాల గ్రామ పంచాయతీ నిర్వహణకు గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేశారే తప్ప మిగిలిన గ్రామాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో ఇరుకైన అద్దె భవనాల్లో పరిపాలన నిర్వహిస్తున్నారు. బుజ్జబావి గ్రామ పంచాయతీని ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాల్సిన దుస్తితి నెలకొన్నా పాలకులు కనికరం చూపడంలేదు. చేతిలో చిల్లిగవ్వ లేక ప్రజాసేవలో భాగంగా ఎన్నికైన తాము ఎక్కడి నుండి అప్పులు చెత్తి ఎలా ట్రాక్టర్ల కొనుగోల్లకు ప్రతీనెల వేలాది రూపాయలు ఎలా చెల్లించాలని, ఈఎంఐలు చెల్లించకపోతే బ్యాంకుల నుండి వచ్చే వేధింపులు తాలలేక తాము ఆత్మహత్యలు చేసుకునే దస్థితి దాపురించిందని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఒక సర్పంచ్ ప్రభాతవార్తలో తన గోడు వెల్లబోసుకున్నారు. ఇదిలా ఉంటే గ్రామ పంచాయతీలో పనిచేసే పారుశుద్య కార్మికులకు ప్రతీ నెల రూ.8500 చొప్పున చెల్లించలేక ఒకవైపు, మరోవైపు పిడబ్ల్యూఎస్ స్కీమ్ మోటర్ల నిర్వహణకు, వీధి దీపాలను వాడుకున్నందుకు వచ్చే విద్యుత్ బిల్లులను చెల్లించడానికి సైతం నిధుల సమస్య ఆవాస గ్రామాలను వెంటాడుతుంది. దీనికి తోడు పల్లెప్రగతిలో భాగంగా చెత్తబుట్టలను ఖరీదు చేయాలని, పారిశుద్య పనులు చేపట్టాలని, వనసంరక్షణ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి సర్పంచ్‌లు అరిగోసలు పడుతున్నారు. పరుకే తాము సర్పంచ్‌లమని గొప్పలు చెప్పుకుంటున్నామే తమప్ప ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవర్చలేకపోవడంతో గ్రామంలో తిరగలేని పరిస్థితి నెలకొన్నదని ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి ఆవాస గ్రామ పంచాయతీలకు జనాబా ప్రాతిపదిక మీద వచ్చే నిధులకు తోడు ప్రత్యేక నిధులు విడుదల చేసి ఏ మేరకు పల్లెసీమల మౌళిక సదుపాయాల కల్పన కోసం మార్గదర్శకాలు ఎలా జారీ చేస్తారో వేచి చూడాల్సిదే.

# గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి..)

కేవలం 15-20 రకాల మొక్కలు మాత్రమే పెంచుతున్నారు. ఈ సారి ఒక్కొక్క గ్రామంలో 10 వేల మొక్కలు నర్సరీల్లో పెంచే లక్ష్యంగా నిర్ణయించినట్లు ఈజీఎస్ అధికారులు పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో మొక్కలు పెంచడంతో వృధా అవుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మొక్కల పెంపకం ప్రారంభిస్తే వచ్చే జూలై నాటికి మొక్కలు పెరిగి 9వ విడత హరితహారంలో మొక్కలు నాటే అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకానికి వనసేవకులను నియమించారు. మొక్కల పెంపకం, నర్సరీల నిర్వహణ భాద్యత వనసేవకులు చూసుకోవాల్సి ఉంటుంది. వారంలో ఆరు రోజులు వన సేవకులు నర్సరీల నిర్వహణ భాద్యత తీసుకుంటారు. రోజుకు రూ. 250 చొసపుపన వన సేవరకులకు ప్రభుత్వం చెల్లిస్తుంది. మండల పరిషత్ అధికారులు పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, సర్పంచ్‌లు ఎప్పటికప్పుడు నర్సరీలను పర్యవేక్షిస్తూ మొక్కల పెంపకానికి సలహాలు, సూచనలు ఇస్తారు. వేసవిలో మొక్కలు ఎండలకు ఎండిపోకుండా ఉండేందుకు పైభాగాన నెట్‌లను ఏర్పాటు చేస్తారు. నీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తారు. నర్సరీల నుండి మొక్కలను తీసుకువచ్చి ఆయా గ్రామాల్లో హరితహారం కింద నాటి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటారు. నాటిన మొక్కల సంరక్షణకు గ్రామ సర్పంచ్‌లు ట్యాంకర్ల ద్వారా నీటిని పోసి మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటారు. గత సంవత్సరం నర్సరీల ఏర్పాటుకు స్థలాలను చదును చేసేందుకు వెచ్చించిన ఖర్చు నీటి ట్యాంకుల ద్వారా మొక్కల సంరక్షణకు చేపట్టినందుకు అయిన ఖర్చు బిల్లలను నేటికీ ఇవ్వలేదని పలువురు సర్పంచ్‌లు పేర్కొన్నారు. ప్రస్తుతం నర్సరీల ఏర్పాటుకు పనులు ప్రారంభమైనందున గత సంవత్సరం బకాయిపడిన బిల్లులను వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు.

# కొండాపూర్‌లో నాణ్యత లేకుండా సిసి రోడ్ల నిర్మాణం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో రూ.25లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తిగా నాణ్యత లోపంగా సిసి రోడ్లు నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనుల్లో పూర్తిగా నాణ్యత లోపంగా రాత్రి వేళల్లో సీసీ రోడ్డును సర్పంచ్, ఏఈ, ఎలాంటి అధికారులు లేకుండా నిర్మించడంపై పలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డులో ఇసుక తక్కువ వాడి డెస్ట్‌తో సీసీ రోడ్లను నిర్మాణం చేపడుతున్నారని, ఆంధ్ర కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా సీసీ రోడ్ల పనులను చేపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజుల నుండి సీసీ రోడ్ల నిర్మాణంకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఏఈ తులసి కృష్ణను వివరణ అడగగా మాకు నాణ్యమైన పనులు కావాలి కానీ



గ్రామపంచాయతీ వేరే ట్రాక్టర్‌తో మాకు సంబంధం లేదని అన్నారు. మేము అందుబాటులో లేకున్నా నాణ్యత ఉంటే సరిపోతుందని వివరణ తెలిపారు.

# తెలంగాణకు టిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష ఎమ్మెల్సీకవిత

**ఆలేరు టౌన్,, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**

తెలంగాణకు రాష్ట్రంకు టిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ కవిత, అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం లో ఏఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డ్రైవర్ మహేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ. యాదాద్రి దేవస్థానం నిర్మాణం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. రకరకాల పార్టీలు వచ్చిన రకరకాలుగా ప్రజాప్రతినిధులను మభ్యపెడుతున కూడా టీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు అవేం పట్టించుకోవద్దని, అన్నారు. యాదాద్రి జిల్లా ప్రజలు తెలంగాణ ఉద్యమకారులు అక్క ఎమ్మెల్యే ప్రబుత్య విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వైపే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, ఆర్ టీ ఏ మెంబర్ పంతం కృష్ణ, దాసి సంతోష్, జింకల రామకృష్ణ, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ముద్దిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్, ఎండీ మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

నేరేడుచర్ల నుండి చిల్లేపల్లిలోని వారి బంధువుల ఇంటికి మోటార్‌సైకిల్‌పైవెళుతుండగా నేరేడుచర్ల పట్టణ శివారులోని ఎన్‌టిఆర్‌నగర్ వద్ద ఎదురుగా వస్తున్న టిఎస్ 29 టి5175 నెంబర్ గల లారీ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టడంతో సత్యనారాయణ, కుమారుడు జశ్వంత్‌లు అక్కడికక్కడే మృతి చెందగా కావేరికి తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలించారు. మృత దేహాలను హుజూర్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

# టీకా వికటించి బాలుడు మృతి

(మొదటి పేజీ తరువాయి..)



ప్రకారం ఆ గ్రామానికి చెందిన కారింగుల నాగమణిరాజు కుమారుడు (45 రోజులు) ప్రబుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా అందించే టీకాలలో భాగంగా 45 రోజుల డోసు టీకాను శనివారం మండల కేంద్రంలోని రామలింగాపురంలో ఏఎన్ఎం పుష్ప వేశారు. టీకా వేసిన సాయంత్రం 6 గంటల నుండి బాలుడు ఆస్వస్థకు గురి కావడంతో ఉదయాన్నే మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు వచ్చి డాక్టర్ చూపించగా బాలుని ఆరోగ్యంతో విషమంగా ఉన్నది అనడంతో మళ్లీ ప్రాథమిక ఆరోగ్యానికి వెళ్ళగా సిబ్బంది ఎవరూ లేకపోవడంతో సూర్యాపేట లోనే ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లోకి వెళ్లే లోపే బాలుడు మరణించినట్లు తెలిపారు. తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా మధ్యాహ్నం 12 గంటల సమయం అయిన ఆరోగ్య సిబ్బంది విధులకు రాకపోవడంతో హాస్పటల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఆప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న బాలుడు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో టీకాలు వేయడంలో తోనే బాలుడు మరణించాడని ఆరోపించారు. గతంలో ఆపరేషన్ అయిన మహిళ కుట్లు ఇప్పించుకోవడం కోసం ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కుట్లు ఇప్పమని సిబ్బందిని అడిగితే కుట్లు ఇప్పే కత్తెర కూడా లేదని సిబ్బంది సమాధానం చెప్పారని ఇంత నిర్లక్ష్యంగా ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉండడంతోనే నా బాలుడు మరణించాడని బోరుణ రోధించారు. వైద్య అధికారులు స్పందించకపోవడంతో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు అనంతరం స్థానిక ఎస్సై ప్రసాద్ బాధితులకు న్యాయం చేస్తానని ఒప్పించి రాస్తారో విరమింప చేశారు. వైద్యాధికారి డాక్టర్ నాగరాజు వివరణ కోరగా మావల్ల ఎలాంటి తప్పిదం జరగలేదని మేము టీకా వేసినప్పుడు బాలుడు ఆరోగ్యంగానే ఉన్నాడని పోస్టుమార్టం లో వచ్చిన రిపోర్టులు ప్రకారం టీకా వలన మృతి చెందితే తమ సిబ్బంది బాధ్యత వహించి శిక్షకు అర్హులైతామని అన్నారు. కారింగుల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డాక్టర్ నాగరాజు ఏఎన్ఎం పుష్పలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొఫెషనల్ ఎస్సై రమణ, తెలిపారు. హాస్పటల్ ఆవరణంలో ఎలాంటి అవాంఛన చర్యలు జరగకుండా తుంగతుర్తి సీఐ నాగార్జున గౌడ్, స్థానిక ఎస్సై వై ప్రసాద్, మద్దిరాల ఎస్సై వెంకన్నలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం హామీలు అమలు చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో జరిగిన సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజనలో పేర్కొన్న అంశాలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యా సంస్థలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేయాలని, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యా ర్థులకు స్కాలర్‌షిప్ రద్దును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా 10+2కి బదులుగా 5+3+4+4 తీసుకువచ్చి విద్య కాషాయీకరణ, కార్పోరేట్ చేయాలని చూస్తుందని విమ ర్శించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగల వెంకటేష్, జిలాల్ల అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, సూర్య తేజ, అన్వర్, చినబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన మందుల అంజయ్య

మునుగోడు, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)

మందుల అంజయ్య ఆదివారం టిపిసిసి సభ్యులు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తరువాత గ్రామస్థాయిలో అందరూ కలిసి అధ్యక్షులుగా మందుల అంజయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ప్రలోభపెట్టి రాజగోపాల్‌రెడ్డి పార్టీలోకి తీసుకోవడం జరిగిందని, అయినా కాంగ్రెస్ పార్టీ మీద ప్రేమతో పార్టీలోకి వస్తున్నా అన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ మందుల సైదులు,



అద్దంకి యాదయ్య, దండు లింగస్వామి, గోలి నాగేందర్, యల్లంకి రమేష్, మందుల సైదులు, బొల్లం యాదగిరి, అయితగోని నగేష్, అయితరాజు పెద్దులు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలి

సూర్యాపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లా డారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా రోశయ్య పరిపాల సాగించారని గుర్తు చేశారు. అనేకసార్లు ఆర్థిక మంత్రిగా ఉండి ఆర్థిక మాద్యాని నివారించడం లో ఆయన చూపిన చొరవ మరవలేనిదని తెలిపారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా పని చేయటం ఆర్యవైశ్య జాతికే గర్వ కారణమన్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన ఘనత వారికే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొణిజేటి రోశయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఈ విషయమై ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సైతం కొణిజేటి రోశయ్యకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్ ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, నాయకులు గోపారపురాజు, దేవరశెట్టి సత్యనారాయణ, కలకోట లక్ష్మయ్య, బిక్కుమళ్ళ కృష్ణ, తాల్ల పల్లి రామయ్య, గుండా మురళి, బెలిదే అశోక్, చల్లా లక్ష్మయ్య, కలకోటఅనిత,చల్లా అనిత, మహంకాళి సోమయ్య, మిట్టపల్లి రమేష్,బ్రహ్మదేవర శ్రీనివాస్,మిట్టపల్లి శ్రీదేవి, బచ్చు పురుషోత్తం తదితులున్నారు.

## కార్మికుల హక్కులను మోడీ సర్కార్ కాలరాస్తుంది;

### కల్లూరి మల్లేశం

రామన్నపేట, డిసెంబర్4 (ప్రభాతవార్త)

మోడీ సర్కార్ కార్మికుల హక్కులను కాలరాస్తుందని సి.ఐ.టీ.యూ జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. స్థానిక లక్ష్మీనర్సింహస్వామి ఫంక్షన్‌హాలులు ఆదివారం సంఘం పదవ మండల మహాసభ గొరిగె సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభల సూచిక పతాకాన్ని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి ఆవిష్కరించగా అనంతరం జరిగిన సమావేశంలో కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బి.జె.పి సర్కార్ నూతన కార్మికుల చట్టాల రూపకల్పనతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారనున్నాయని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తూ లక్షల కోట్లు అంబాని, అదానిలకు మాఫీ చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో ఆకలి,



అసమానతలు పెరుగుతుంటే కేంద్రం చోద్యం చూస్తుందని ఆర్థిక వ్యవస్థ క్షీణదశకు చేరుతుంటే దేశంలో మతకలహాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. కార్మికులు సంఘటితంగా ఉద్యమిస్తూ కేంద్ర కార్మిక వ్యతిరేక విదానాలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, భూడిద బిక్షం, దండిగ అంజయ్య, నకిరెకంటి రాము, గాదె కృష్ణ, వంగాల మారయ్య, తెల్ల శేఖర్, కక్కిరేణి రాము, గొరిగె ఆదిమల్లయ్య, గోలి సత్యనారాయణ, గొరిగె మల్లేశం పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సీతక్క

ములుగు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త :

ములుగు మండలంలోని మల్లంపల్లిలో ఆదివారం జరిగిన మినీ క్రిస్మస్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, ఫిషర్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల్కొండ రవి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్యాం రావు, రాము, రాజిరెడ్డి, వెంకన్న, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, ఐలయ్య, నరేందర్, కుమార్, సాంబయ్య, షైది, బద్రి, రమణాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

నిడమనూరు, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)

మనస్తాపంతో వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని వేంపాడులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేంపాడు గ్రామానికి చెందిన తిరుపతి కేశవరావు కొంత కాలంగా హాలియాలో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీల్లో భాగంగా హాలియాకు చెందిన బొమ్మిశెట్టి ఆంజనేయులుకు కొంత డబ్బు ఇవ్వాల్సి ఉంది. ఆంజనేయులు నిడమనూరుకు చెందిన గోపిశెట్టి నాగలక్ష్మి, గజ్జల పద్మలకు డబ్బులు ఇవా ్వలి. ఆంజనేయులు సదరు మహిళలకు ఇవ్వాల్సిన డబ్బులను కేశవరావు దగ్గర వసూలు చేయమని రెచ్చగొట్టి ఉసిగొల్పి ఈ నెల 2వ తేదీన ఇంటి వద్దకు పంపడంతో మహిళలు కేశవరావును అసభ్య పదజాలంతో దూషించడంతో మనస్తాపానికి గురై కేశవరావు 3వ తేదీన ఊట్కూరు స్టేజి వద్ద గల కోళ్ల ఫారం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగాడు అపస్మారక స్థితికి చేరుకున్న కేశవరావును ఆయన కుమారుడు చూసి హాలియాలోని యశోద ఆసుపత్రికి అక్కడి నుండి మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య సూర్యనారాయణమ్మ ఫిర్యాధు మేరకు నాగలక్ష్మి, పద్మ, ఆంజనేయులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప కొండపై పంబరట్టు కార్యక్రమంలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల దంపతులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 4, (ప్రభాతవార్త:

యాదాద్రి లోని అయ్యప్ప కొండపై హరి హర సుతన్ అయ్యన్ అయ్యప్పస్వామి వారి పంబరాట్టు కార్యక్రమం ఆదివారం వేంకటేశ్వర శర్మ గురుస్వామి చేతులమీదుగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు ఆరే శెంకర్ గౌడ్ అలయకమోటి సయుపు అందరు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వామి వారి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ మెంబెర్స్ కృష్ణ గురుస్వామి, మురారి శెట్టి నగేష్ గురు స్వామి, ఎరుకల అనిల్ గురు స్వామి, ర్యకల రాజు గురు స్వామి, బండ కింది ఆంజనేయులు గురు స్వామి,, కరుణాకర్ స్వామి, గడ్డమిది నవీన్ స్వామి, ఇంజ నరేష్ స్వామి, గందమల్ల నరేష్ స్వామి, నార వెంకటేష్ స్వామి, గుజ్జ నిర్మల, తదితర స్వాములు పాల్గొన్నారు.

## ములుగులో నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ

వెంకటాపూర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త :

రైతులకు గుదిబండగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 5వ తేదీన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటా పూర్ మండల అధ్య క్షులు చెన్నోజు సూర్య నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఎడ్ల బండ్లతో, ట్రాక ్టర్లతో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సూర నారాయణ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, టిపిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యూత్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూర్యనారాయణ కోరారు.

## సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

ములుగు, డిసెంబర్ 4, (ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ సూపర్ స్టోర్‌ను ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ జైల్ సింగ్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడుతనపెల్లి మోహన్ గౌడ్, గడ్డమీది భాస్కర్, భూక్య అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం కౌన్సిలర్ ఆలె నాగ రాజు-స్వాతి దంపతుల కుమారుడు సుర్విత్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, పాశం రాం నర్సింహారెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, ముత్యాల ప్రభార్‌రెడ్డి, బోరెం రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మలిగె శ్రీను, జెల్లా మురళి, స్రామాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, తాడూరి పరమేష్, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క



సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 23వ రోజు మహేశ్వరం మత్స్యగిరి-అరుణ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశం చారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

# మల్లికార్జున స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్ని మాజీ మంత్రి ఈటెల రాజేందర్

*చౌటుప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ, శ్రీశ్రీశ్రీ మలి ్లకార్జున స్మామి వారి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కళ్యాణోత్సవాలకు ఆదివారం మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్ఞాపికను అందజేసి ఈటెల రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు చక్రం జంగయ్య, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, గందం ఆంజనేయులు, మంటిపల్లి పెద్ద చెన్నయ్య, బక్క చిన్నయ్య, కాసం యాదయ్య, చిన్న మల్లయ్య, నర్సింహా, చెన్నయ్య, బుచ్చయ్య, మల్లయ్య,



నరసింహా, వెంకటేశం, రాజు, లింగస్వామి, శ్రీశైలం, మల్లేశం, గణేష్ తదితరులున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

*తిరుమలగిరి డిసెంబర్ 04 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూరా ్యపేట డిఎంఅండ్‌హెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వారికి గుండె, ఎముకలు, కంటి, దంత, జనరల్ వైద్య పరీక్షలు సుమారు 2 వేల మందికి నిర్వ హించి ఉచిత మందులు అందించామని చెప్పారు. ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించడం లయన్స్‌క ్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కా ర్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ తిరుమలగిరి ప్రాథమిక కేంద్రం



సమన్వయంతో లయన్స్‌క్లబ్ ఆధ ్వర్యంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ మెగా హెల్త్‌క్యాంప్‌కు సూర్యాపేటలోని వెంకటసాయి హీరో షోరూం, హెల్త్ ఫ్లై ఆప్టికల్ ్స, ఆర్‌వి హాస్ప టల్ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఎంపిపి నెమరుగొముల స్నేహ లత, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామ చంద్రంగౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి కాసనబోయిన సురేష్, డా.విజ యేందర్, డా.నాగానందం, డా.అనిల్, మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్ వేముల బాలరాజు, లయన్స్ క్లబ్ సభ ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, కొంపెల్లి రాముగౌడ్, గుండా భాస్కర్, గుండా సంతోష్, మంద పద్మారెడ్డి, కాకి వెంకట రెడ్డి, సోమేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ కళా ్యణ చక్రవర్తి, సిహెచ్‌వో బిచ్చునాయక్, మోడల్ స్కూల్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిలువేరు స్వామి, ఆశా వర్కర్లు, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 04 ప్రభాతవార్త*



వ ం డ ల ం లో ని బూరు గడ్డ మాచారం గ్రామంలో ఎమ్మె ల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంప తులు ఆది వారం సురభి హుస్సేన్, గూడెపు నాగలింగం, గడ్డం నర్సి ం హారావుల నూతన గృహ ప్రవేశ మహోత ్సవంలో ముఖ ్య అతిథిగా పాల్గొని పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ంలో గతంలో ఈ వీధుల వెంట నడవలేని పరిస్థితి ఉండేది, ఇపుడు వీధులన్నీ సిసి రోడ్లు ద్వారా తీర్చిదిద్దిన ఘనత ఎమె ్మల్యేదని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ షేక్ సలీమా రంజాన్, మండల పార్టీ, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనా ్నరు.

## దళిత బంధు కారు అందజేత

*తిరుమలగిరి డిసెంబర్ 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని 8వ వార్డుకు చెందిన చాగంటి బాబుకు దళితబంధు పథకంలో మంజూరైన టయోట కారును ఆ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ రాములు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తిరుమలగిరి మండలానికి దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు దక్కిందన్నారు. సిఎం కెసిఆర్ దళితుల కోసం దళిత బంధు పథకం తెచ్చి దళిత వాడలలో వెలుగులు నింపిన సూర్యుడన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు లబ్దిదారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనా ్నరు.

## భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పండ్లు పంపిణీ

*చౌటుప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



చౌటప్పల్ పట్టణానికి చెందిన పాలకుర్ల మంజుల 10వ వర్ధంతి సందర్భంగా భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ఆస్ప త్రిలోని గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసో సియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్‌గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఊడుగు వెంకటేశం, యూత్ అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఊడుగు యాదయ్యగౌడ్, వరగంటి అమరేందర్‌గౌడ్, వరగంటి రిషిక, రేణుకుంట్ల రమేష్, రాజు, శ్రీను తదితరులున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కరుణాకర్‌రెడ్డి

*వేములపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన కోలిపాక ప్రమీలసుమన్‌గౌడ్ దంపతుల కుమార్తెలు కొలిపాక శృతి, శ్రావ్యల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, మొల్కపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడి ్డలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలిపాక శృతి, శ్రావ్యలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్ ్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు జెర్రిపోతుల గిరిబాబు, పందుల రమణయ్య, జెర్రిపోతుల హరీష్, పోలగాని సైదులు, రావు విజయేందర్‌రెడ్డి, చింతోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయసింహారెడ్డిని సన్మానించిన నాయకులు

*మాడ్గులపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, జడ్పీటిసి తిప్పన విజయ సింహారెడ్డిని ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్‌ఆలీ, మాడ్గులపల్లి మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్యలు కలిసి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇరుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌దిన్నకు ఆర్‌టిసి బస్సు నడిపించండి

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 04 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి ఆర్‌టిసి బస్సు నడిపించాలని గ్రామ సర్పంచ్ సుంకర వాణిశ్రీరామ్మూర్తి, ఎంపిటిసి ఎల ్లబోయన లింగయ ్యలు కోరుతునా ్నరు. మిర్యాలగూడ ఆర్‌టిసి డిపోనుండి నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న, కల్లూరు, మేడారం, పత్తేపురం గ్రామాల మీదుగా మిర్యాలగూడకు బస్ సర్వీస్‌ను నడిపించాలనిఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సూరా ్యపేట ఆర్‌టిసి డిపో నుండి వచ్చే ఆర్‌టిసి బస్సులు సోమారం, పెంచికల్‌దిన్న, నేరేడుచర్ల మీదుగా మిరా ్యలగూడకు నడిపించాలని కోరుతునా ్నరు. గ్రామీణ ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులు నడిపించడానికి హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్ ్డి దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సిరివేణికుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
మండలంలోని సిరివేణికుంట గ్రామంలో కూకట్‌పల్లి ఏసిపి ఆకుల చంద్రశేఖర్ ఆద్వర్యంలో ఆపోలో ఆస్పత్రి బంజారాహిల్స్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పడాల అనితా వెంకటేశ్వర్లు, బీసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు రావుల రాజు హాజరై ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సిరివేణి కుంట గ్రామంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేసిన ఆకుల చంద్రశేఖర్‌ను అభినందించారు. గ్రామస్తులు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిరివేణికుంట గ్రామంతోపాటు బొల్లెపల్లి గ్రామస్తులు పెద్దఎత్తున ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందుల పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనరల్ ఫిజీషియన్ కె.కృష్ణమూర్తి, స్త్రీ వైద్య నిపుణురాలు రూబి, కంటి వైద్య నిపుణులు సమైక్య గ్రామస్తుల ు బుర్ర గోపాల్, ఆకుల రంగయ్య, ఎంజాల యాదగిరి, బుర్ర నరేష్, రావుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఏపిసి చంద్రశేఖర్‌కు గ్రామ పెద్దల సమక్షంలో, పంచాయతీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమం



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాయం శభరినగర్‌లో ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్‌శర్మ ఆద్వర్యంలో గణపతి హోమం, అష్టాదశ కలశపూజ, నవాభిషేకాలతో పాటు స్వామివారికి అభిషేకాలు, మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. 500 మంది స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. బీబీనగర్ వాస్తవ్యులు శ్రీనివాస్‌లు గురుస్వామి 18వ పడిపూజ కార ్యక్రమాన్ని అంతరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ఆలయ గురుస్వామి ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, మాజి చైర్మన్ మంచాల ప్రభాకర్, చెన్న మహేష్, చీకటిమల్ల రాములు, ఉపేష్ చారి, ఎంకోజి, చింత రవి, రావుల శ్రీధర్, మంచికొండ వినోద్‌లు పాల్గొనగా బచ్చు నరేందర్‌గుప్త, పోల శ్రీనివాస్‌లు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## బిఎన్ తిర్మాపురం గ్రామ ప్రజల ధర్నా



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
బస్వాపురం ప్రాజెక్టు కట్టపై ముంపుకు గురవుతున్న బిఎన్‌తిమ్మాపురం గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న ధర్నా 6వ రోజుకు చేరింది. గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని, భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వాలని, నూతన గ్రామం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుత శారధ రాఘవులు, వల్దాస్ రాజ్ కాళబైరవ, రావుల శ్రీను, కుంశంగల ప్రభాకర్, పిన్నం పాండు, జూపల్లి దేవేందర్, శివానందు, కలమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## రాక్ డ్యాన్సింగ్ ఇన్స్టిట్యూట్ మెగా డాన్స్ కాంపిటీషన్



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
రాక్ డ్యాన్సి ంగ్ ఇన్స్టి ట్యూట్ మెగా డాన్స్ కాంపిటీషన్‌ను నిర్వహించడం జరుగుతుందని రాక్ డ్యాన్స్ ఇన్స్టి ట్యూట్ అధినేత నమిలె భరత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10,11 తేదిల్లో జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహించబడుతున్నాయని, ఈనెల 30 ఫైనల్స్ నిర్వహించబడుతుందని, మొదటి, రెండు, మూడవ బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, ఈ నెల 30న ప్రిన్స్ కార్నర్ వద్ద మెగా డాన్స్ కాంపిటీషన్ ఉంటుందన్నారు. వివరాలకు 8686669685 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కరపత్ర ఆవిష్కరణలో గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, సున్నం నర్సి ంహ, కరణ్‌రెడ్డి, బాలు, గణేష్, భద్రి, పవన్, వర్ష, పసన్న, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌కు ఘన సన్మానం

**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు బర్రె నరేష్ రాహుల్‌గాంధి జోడో యాత్రలో మునుడోగు ఉప ఎన్నికల్లో చురుకైన పాత్ర పోశించినందుకు, ఆలిండియా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్, జాతీయ ప్రదాన కార్యదర్శి కృష్ణ అలవరు ఆదివారం హైదరాబాద్‌లో యూత్ కాంగ్రెస్ ఎక్జిగ్యూటీవ్ సమావేశంలో నరేష్‌కు ఘనంగా సన్మానించారు. నరేష్ మాట్లాడుతూ జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానని, తనను ఇంత ఘనంగా సన్మానించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నితిన్, రవి తదితరులు పాల్గొన్నారు.



## తీనం చెరువులో చేప పిల్లల విడదల



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
స్థానిక తీనం చెరువులో 64 వేల చేప పిల్లల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లల కార్యక్రమం చాల గొప్ప కార ్యక్రమం అని దీనివల్ల రాష్ట్రంలో మత్స్యకారులు బాగుపడాలని చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌మెన్ రవీనాయక్, ఫిషర్‌మెన్ నరేష్, సొసైటీ అధ్యక్షులు నర్ల నర్సి ంగ్‌రావు, నర్ల కుమార్, పూస వసంత్‌కుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా ధర్నా

**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
ఈ నెల 5వ తేదిన రైతులపై జరుగుతున్న అగత్యాలకు నిరసనగా టిపిసిసి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడి ్డ పిలుపు మేరకు ధరణి పోర్టల్, పోడు భూముల సమస్యల, రైతు రుణమాఫి, రైతుబంధు, ఇతర రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉదయం 11 గంటలకు భువనగిరి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పట్టణ ఐఎన్‌టియుసి అధ్యక్షులు గంజి నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సి లర్లు, నాయకులు, రైతులు పాల్గొనాలన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తిమ్మాపురం విద్యార్థులు

**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో తిమ్మాపురం విద్యార్థులు ఇద్దరు పాట్నాలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఎంపికయ్యారు. 80 మీటర్ల పరుగుపందెంలో కుమారి దిరావత్ శిరీష, ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యింది. అలాగే 600 మీటర్ల పరుగుపందెంలో కుమారి చిక్కుడి మాధవి ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యింది. వీరి ఎంపిక పట్ల సర ్పంచ్ పిన్నం లత రాజు, ఎంపిటిసి ఉడుత శారద అంజనేయులు, ఎస్ఎంసి చైర్మన్ ఉడుత మహేందర్, ప్రధానోపాద్యాయులు యాకూబ్‌చారి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలాజి, ఉపాద్యాయులు అభినందనీలు తెలిపారు.



## ఏఎన్ డిఫెన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఉచిత శిక్షణ

**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
ఏఎన్ డిఫెన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఎస్ఎస్‌సి, జిడి కానిస్టేబుల్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఎస్ఎస్‌బి, ఐటిబిపి, అసా ్ం రైఫిల్స్ కోచింగ్‌లకు ఉచిత ఎక్జామ్ కోచింగ్ నిర్వహించబడుతుందని డైరెక్టర్స్ నవీన్, అశోక్‌లు ఆదివారం తెలిపారు. అడ్మీషన్లు ప్రారంభం ఈ నెల 5 నుండి 15 వరకు తీసుకోబడుతాయని, తరగతులు ఈనెల 16న ప్రారంభించ బడతాయని, రాంనగర్ భువనగిరిలో సంప్రదించాలని వివరాలకు 6305390158, 6005268030 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
ఈ నెల 7న భువనగిరిలో జరుగు సిఐటియు జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు పేర్కొన్నారు. సుందరయ్య భవన్‌లో ఆదివారం లక్ష్మయ ్య అధ్యతన నిర్వహించిన సమావేశంలో దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం విహిస్తున్నాయని, గ్రామాల్లో ఐకెపి సెంటర్లు, పిఏసిఎస్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు కూలీ రేట్లు పెంచకుండా, సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు పనిచేసుకుంటున్నాయని, ప్రభుత్వం హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేదిన జరుగు మహాసభలకు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్లయ్య, కిష్టయ్య, జహంగీర్, లింగం పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల నిర్వహణ వివరాలు



**భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఈ నెల 5 నుండి పట్టణంలో ఉర్సు ఉత్స వాలు ప్రారంభం కానున్నాయని మాజి జిల్లా వక్ఫ్ బోర్డు కమిటి సభ్యులు మహ్మద్ షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 5న దర్గ అజరత్ సిరాజుద్దిన్ ఔలియా గంజ్ మసీదులో గందం జరుగును. 7న హైదరాబాద్ చౌరస్తా ఈద్గా ఆవరణలో దర్గా అజరత్ హజివుల్ రెహమాన్ గందం ఊరేగింపు ఇస్లాంపుర మసీద్ నుండి బయలుదేరును, ఈ నెల 8న ధర్గా అజరత్ జమాల్ బహార్ గందం ఊరేగింపు గంజ్ మసీద్ నుండి ప్రారంభమై ఖాజ్‌మహల్లా దర్గా వరకు జరుగును, ఈ నెల 9న దీపారాధన, కిసాన్‌నగర్‌లోని ధర్గా అజరత్ బురానుద్దిన్ ఔలియ గందం ఊరేగింపు గంజ్ మసీద్ నుండి బయలుదేరును ఈ నెల 10న దీపారాధన ఉంటుంది. 11న హైదరాబాద్ చౌరస్తాలోని దర్గా అజరత్ సౌంటేపీర్ గందం ఊరేగింపు ఆర్బినగర్ ఇబ్రహీం ఖాద్రి ఇంటి నుండి బయలుదేరును, ఈ నెల 12న దీపారాధన ఉంటుంది. ఇట్టి ఉర్సు ఉత్స వాలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లిస్తారు. ఉర్సు ఉత్స వాలు జరుపుటకు ధర్గాల వద్ద భక్తుల సౌకర్యాదర్ధం శానిటేషన్, లైటింగ్, నీటి వసతులు ఏర్పాటు చేయాలని మహ్మద్ షరీఫ్ పురపాలక సంఘం వారిని కోరారు.

## నేడు బీబీనగర్‌కు కోదండరాం రాక

**బీబీనగర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :**
మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల కాలుష్యకారక పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సోమవారం తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ జన సమితి రాష్ట్ర అద్యక్షులు ప్రొఫెసర్ కొదండరాం విచ్చేసి సంఘీభావం తెలుపనున్నట్లు కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చెరుకు బాస్కర్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఎస్పి అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా గుండు కృష్ణ



*భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
భువనగిరి బహుజన పార్టీ ఉపాధ్యక్షులుగా గుండు కృష్ణ గౌడ్‌ను నియమిస్తూ ఆదివారం నియోజకవర్గ అధ్యక్షులు బాసాని మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ చెప్పిన కేసిఆర్, తెలంగాణను తెచ్చుకున్న తర్వాత మెజార్టీ బహుజన ప్రజలపై నియంతృత్వ పాలన కొనసాగిస్తూ మోసం చేస్తున్నారన్నారు. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహన కార్యదర్శి బొల్లెపల్లి అనీల్‌కుమార్, జిల్లా మహిళా కన్వీనర్ పసునాది సంతోష, అసెంబ్లీ మహిళా కన్వీనర్ పసునాది రజిత, అసెంబ్లీ కార్యదర్శి బండారు జహంగీర్, మండల కన్వీనర్ సిలివేరు నర్సింగ్‌రావు, పట్టణ అధ్యక్షులు బర్రె నరేష్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమలు శాశ్వతంగా తొలగించాలి



*బీబీనగర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో గల రసాయన పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చూస్తూ గ్రామ కాలుష్య నిర్మూలన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆదివారం అర్ధనగ్న ప్రదర్శణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, నాయకులు చింతల సుదర్శన్‌రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, పెంటబోయిన ఎట్టెయ్య, జంగయ్య, వాకిటి రాజేశ్వర్‌రెడ్డి, ఊటికొండ రాజు, బొడ్ల శ్రీనివాస్, జెజిని అంజనేయులు గుప్త, మున్న, చెరుకు బాస్కర్ గౌడ్, మహేష్, ఆరుముల్ల బాస్కర్, కనకబోయిన వెంకటేశ్, బాల్‌నర్సింహ, బాషబోయిన శ్రీకాంత్, ఎర్కల శ్రీనివాస్ గౌడ్, బొబ్బిలి అంజనేయులు, బాల్‌రాజు ఉన్నారు.

## నక్ష బాట ప్రకారమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి



*బీబీనగర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
మండలంలోని జైనపల్లి గ్రామ శివారునుండి పక్కీరుగూడెం వెళ్లే రహదారిని గతంలో ఉన్న నక్ష బాట ప్రకారమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆదివారం గ్రామ ఉపసర్పంచ్ నక్కిర్తి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ తంతరపల్లి అంజయ్య గౌడ్, బెజ్జంకి నరేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోంశ్రీనివాస్, వార్డు సభ్యులు తంతరపల్లి రమేష్ గౌడ్, నక్కిర్తి హరిబాబు, శ్రీనివాస్, గణేష్, బాస్కర్, కరుణాకర్,పోచయ్య, జగదీష్, బిక్షపతి, అంజయ్య పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించిన ఆర్డిఓ

*బీబీనగర్, ప్రభాతవార్త :*



మండలంలోని బట్టుగూడెం, కొండమడుగు, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి గ్రామాల్లోని ఓటరు నమోదు కేంద్రాలను ఆదివారం ఆర్డిఓ ఎంవి భూపాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ అశోక్‌రెడ్డి, పోలీంగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల పాత్ర సరియైందికాదు

*మోత్కూర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డబుల్‌బెడ్ రూం, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లాంటి పథకాల్లో ఎమ్మెల్యేలకు ఇచ్చే అధికారాలు సరియైందికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. ఆదివారం దత్తప్పగూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో పేదలకు సరియైన న్యాయం



జరగాలికానీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ కేవలం టిఆర్ఎస్ పార్టీ వారికే చెందే విధంగా పనిచేయడం సరియైంది కాదని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేలకు అధికారాలు ఇచ్చి రాజకీయ పార్టీలకే సంక్షేమ పథకాలు పరిమితమవుతున్నాయని ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఎస్సిలు, ఎస్టిలు, బీసీలు తుంగతుర్తి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని అర్హులైనవారందరికీ ఇంటి స్థలం ఉన్నా, లేకున్నా వారికి ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి మామిడి పద్మ, మండల కమిటి సభ్యులు దడిపల్లి ప్రభాకర్, వెంకన్న, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోమాతకు ప్రత్యేక పూజలు

*మోత్కూర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
శ్రీరామలింగేశ్వ స్వామి దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో గీత జయంతి సందర్భంగా ఆదివారం గోపూజ నిర్వహించారు. శాస్త్రోత్తంగా గోమాతకు పూజలు నిర్వహించి గీత భగవద్గీతను ప్రతీ ఒక్కరూ చదవాలని పురోహితులు పారునంది లక్ష్మణా మూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి అధ్యక్షులు గుండెగోని రాంచంద్రు మంజూల దంపతులు, కమిటి సభ్యులు భయ్యన్ని రాజు, కోమటి మత్స్యగిరి, పట్టూరి అంజయ్య, మర్రి ఆనందం, గుండ రవి, అయ్యప్పస్వామి భక్తులు పట్టూరి శివ, బట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో ఉచిత చేప పిల్లల విడదల

*మోత్కూర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*



మండలంలోని గ్రామ పెద్దచెరువులో దత్తప్పగూడెం ఎంపిటిసి ఆకవరం లక్ష్మణాచారి ఆదివారం 2 లక్షల 80 వేలు మూడు రకాల చేప ఉచిత పిల్లలను పాలడుతు చెరువులో వదిలిపెట్టారు. ఈ కార ్యక్రమంలో స్థానిక ఉపసర ్పంచ్ ఎడ్ల భగవంత్, సొసైటీ అధ్యక్షులు సత్తయ్య, జిల్లా ఫిషర్‌మెన్ రవినాయక్, ఉపాధ్యక్షులు వెండి యాదగిరి, బరిగెల నారాయణ, కొంపల్లి రాజరత్నం, ఎడ్ల నర్సింహ, మోత్కూర్ రాజు, గణేష్, కొంపల్లి స్వామి, కొంపల్లి బుచ్చయ్య, కొంపల్లి ముత్తయ్య, కొంపల్లి సోమయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

*బొమ్మలరామారం, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
ఈ నెల 11న ఆలేరులో జరిగే తెలంగాణ సాయుధ రైతు పోరాట తొలి అమరుడు దొడ్డి కమురయ్య కాంస్య విగ్రహం మరియు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం బీరప్ప గుడి వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ రైతుల కోసం ఎంతో సేవ చేశాడని కురుమలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇందూపురం ఎంపి గోరుంట్ల మాదవ్, ఎమ్మెల్సీ మల్లేశ్ కురుమ హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ గూదె బాల్‌నర్సింహ యాదవ్, బుడుమ శ్రీశైలం, సుధాకర్, గూదె బీరుమల్లయ్య, రాజేష్ పైలెట్, సురేష్, ఎల్లయ్య, యాదగిరి, శంకర్, బీరుమల్లయ్య పాల్గొన్నారు.

## వైభవంగా మహాపడి పూజ

*మోటకొండూర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
బాస్కరుని రఘునాధరాజు, వంశీదర్‌రాజు నూతన గృహప్రవేశంలో ఆదివారం అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. దొంతిరి నర్సింహారెడ్డి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బీర్ల అయిలయ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గదా స్వాములు, పేరు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేకుండా సిసి రోడ్డు నిర్మాణం

*తుర్కపల్లి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
కొండాపురం గ్రామంలో రూ.25 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తిగా నాణ్యతా లోపంగా నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 25 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను రాత్రివేళల్లో సర్పంచ్. ఏఈ ఎలాంటి అధికారులు లేకుండా నిరి ్మంచడంపై పలు అనుమానాలు వ్యక్ ్తం చేస్తున్నారు ఇసుక తక్కువగా వాడి డస్ట్‌తో సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఆంద్రాకాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా సిసి రోడ్ల పనులు చేపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల నుండి రోడ్ల నిర్మాణంకు పంచాయతీ ట్రాక్టర్‌ను వాడుతున్నారని ఆరోపించారు.

## దళితబంధును నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



*మోత్కూర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
దళితబంధు పథకాన్ని నిరుపేద దళితులకు కాకుండా టిఆర్ఎస్ పార్టీలోకి చేరే వారికి ప్రోత్సహించేందుకు వాడుకుంటున్నారని ఎస్సిసెల్ రాష్ట్ర కమిటి అధ్యక్షులు నాగరిగాని ప్రీతం విమర్శించారు. మోత్కూర్ లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి పార్టీలో చేరేవారికే పథకాని ్న అమలు చేస్తున్నారని ,ప్రభుత్వం ఎమ్మెల్యే వీటికి ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిత్యవసర వస్తువులకు ధరలు పెంచి ప్రజలను దోచుకుంటూ ప్రజాస్వామ్యంలో నాయకులను కొనుగోలు చేస్తున్నారని ఇది సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, తండ సత్తయ్య, కారుపోతుల శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, పల్లె బిక్షం, కొనతం నరేందర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి.సమీర్, జంగ నాగయ్య, అవిశెట్టి కిరణ్, కొప్పుల రవీందర్‌రెడ్డి, మోత్కూర్ సురేష్‌చారి, ఆలకుంట్ల రాజు, కోల శివకుమార్, ఆటకుంట్ల శ్రీను, పల్లపు సాంబ, గొలుసుల రాజు, గుండు రాజేష్, పల్లపు నరేష్, గణేష్, పల్లపు నర్సింహ, గొలుసుల దుర్గయ్య పాల్గొన్నారు.

## ఉన్నత చదువుకు ల్యాప్‌టాప్ అందజేత

*వలిగొండ, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన పొట్ట బిక్షపతికి ముగ్గురు కూతుళ్లు మొదటి కూతురు ప్రయాంక చిన్ననాటి నుండి చదువులో ముందుంటుంది. ప్రస్తుతం ఆమె రామాంతపూర్‌లోని అరోరా పీజి కాలేజిలో ఎంసిఏ సిటు సంపాదించగా ల్యాప్‌టాప్ కొనుక్కునే స్తోమత లేకపోవడంతో మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి మల్లేశం రూ.50 వేలు వెచ్చించి ల్యాప్‌టాప్‌ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రియాంక మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్రాంతి భవన నిర్మాణానికి శంకుస్థాపన

*వలిగొండ, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*



పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్ధం నిర్మించ తలపెట్టిన విశ్రాంత భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బొల్ల రాంచందర్, సభ్యులు ఎమ్మె మల్లేశం, పోలేపాక బిక్షపతి, పబ్బుస్వామి, చంద్రశేఖర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వావిలాల గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బూత్ కమిటీలలో యువత, సోషల్‌మీడియా, మహిళల పాత్ర ప్రత్యేకంగా ఉండాలని తెరాస పార్టీకి అందరూ కట్టుబడి పనిచేయాలన్నారు. టీఆర్ఎస్‌పార్టీ అంటే ఒక నిబద్ధత కలిగిన పార్టీ అందరు పార్టీకి కట్టుబడి దయన్నకు సైనికులుగా ఉండాలన్నారు. సమావేశంలో సర్పంచ్ గంటా పద్మభాస్కర్, ఉపసర్పంచ్ కోల విజయరాజు, నాయకులు యాకయ్య, లింగయ్యకుమార్, సోమయ్య, మల్లేశ్, శ్రీను, వెంకన్న, యాకయ్య, ఉపేందర్, రంజాన్, శోభన్ పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రాడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు4 ప్రభాతవార్త :*



మండలంలోని చాగల్లు గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సబ్‌జూనియర్ కబడ్డీ ఎంపికల కార్యక్రమానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రీడాకారుల అన్నదాత బెలిదె వెంకన్న పాల్గొని మాట్లాడారు. క్రీడల వల్ల క్రీడాకారులలో స్నేహాభావం, శరీర ధారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికలలో ఎంపికైన ప్రతీ క్రీడాకారుడు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించగలమన్నారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 16,17,18,19తేదీలలో మంచిర్యాలలో జరగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ కం సెలెక్షన్ స్టేట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన బీజేపీ వరంగల్‌పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి 30మంది క్రీడాకారులకు కబడ్డీ దుస్తులు అందచేశారని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు, చాగల్లు గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, అసోసియేషన్ చైర్మన్ వై.కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరిగట్టయ్య, మండల ఉపాధనయక్షులు ఇనుగాల గణేష్‌రెడ్డి, మండల కోశాధికారి చింతకింది సుధాకర్ పాల్గొన్నారు.

## బాధితకుటుంబానికి చేయూత

*పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :*

మండలంలోని ఈరవెన్ను గ్రామానికిచెందిన జవ్వాజి కొమురమ్మ ఇటీవల



మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆదివారం ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందచేశారు. ఈకార్యక్రమంలో ముస్కు కేశవరామ్, బీర్రు సోమేశ్వర్, అనుముల మహేందర్, ఏదునూరి మదార్, తొడుసు మల్లేశ్,జక్కుల రాజు, అనంతుల పురుషోత్తం, యారరాజు, బిర్రు వెంకటేశ్వర్లు, కూస సతీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*జఫర్‌గడ్, డిసెంబరు4 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతీ గడపగడపకు తీసుకవెళ్లాలని వైస్ ఎంపీపీ కొడారి కనయ్య అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యేరాజయ్య ఆదేశానుసారం గ్రామశాఖ అధ్యక్షులు నీరటి యాకయ్య, ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లుతూ పార్టీ వైభవంకోసం ప్రతీ కార్యకర్త పాటుపడాలని సూచించారు. ఐదవసారి ఎమ్మెల్యే రాజన్న అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో బూత్ ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందన్నారు. మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎంపీపీ రడపాక సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు, సర్పంచ్‌లు తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతినాగరాజు, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంపదపెంచి ప్రజలకు పంచడమే కేసీఆర్ లక్ష్యం

## -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :*

దేశానికి అన్నంపెట్టేస్థాయిలో దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని మళ్లీ వచ్చే ప్రభుత్వం టీఆర్ఎస్‌పార్టీయేనని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలకేంనరదంలోని ఎస్‌వీ గార్డెన్‌లో మండల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థాయిలో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. నాడు ఆంధ్రులపాలనలో జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట తీరని కరువు, దుర్భర స్థితిలో ఉండేదన్నారు. కేసీఆర్ సారథ్యంలో గోదావరి జలాలను తీసుకవచ్చి బీడుబారిన నేలలను పచ్చని పంటలుగా మార్చి ప్రతీ ఎకరాసాగులోకి తీసుకరావడం జరిగిందన్నారు. నేడు ప్రతీ ఇంటి ఒకపెన్షన్ పలు సంక్షేమ పథకాలు పొంది రైతును రాజుగా మార్చడం జరిగిందన్నారు. బీజేపీ కాంగ్రెస్‌నాయకులు గ్రామాల్లోకి వస్తే ఇంత అభివృద్ధి మీ ప్రభుత్వాల్లో ఎందుకు జరగలేదని నిలదీయాలన్నారు.

**- బచ్చన్నపేటను మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషిచేస్తా..:**

మండలంలో 26గ్రామాలు ఉన్నాయని మరో నాలుగు శివారు గ్రామాలు ఉన్నాయని జిల్లాలోని అతిపెద్ద మండలంగా గుర్తించబడిన బచ్చన్నపేటను త్వరలోనే గోపాల్‌నగర్ కలుపుకని మున్సిపాలిటీగా ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. దీంతోపాటుగా మండలకేంద్రంలోనూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బచ్చన్నపేట మండలాన్ని నర్మెట, తరిగొప్పులను కలపుకుని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొత్త గోదాములు కావాల్సినంత ఖాళీ స్థలం ఉండడంతో ఏర్పాటుకు తీర్మానం ఆమోదం కూడా పూర్తయిందన్నారు. జనవరిలో 420ఇండ్లకు మంజూరు చేస్తున్నట్లు ప్రతీ గ్రామంలో సీనియర్ తెరాస కార్యకర్తలను లబ్ధిదారులుగా గుర్తించి వారికి అందచేయాలన్నారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు సిద్దులగుట్ట దేవస్థానం కమిటీని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. ఇటీవల బీజేపీ కాంగ్రెస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇందుకు ఒకరికి నలుగురు చొప్పున కార్యకర్తలు సోషల్‌మీడియాలో జవాబు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడినడ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీఈప నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సతీష్‌రెడినడ, దూడల కనకయ్య, పులిగిల్ల పూర్ణచందర్, వడ్డెపల్లి ఉపేందర్‌రెడినడ, చింతపండు భాలకృష్ణ, గంధమల్లనరేందర్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రనసాద్, షబ్బీర్ బాల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## పాదయాత్ర ఆంధ్రాలో చేసుకో షర్మిళ..

### -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు4 ప్రభాతవార్త :*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా టీఆర్ఎస్ నాయకులు బెలిదె వెంకన్న అధ్యక్షతన డివిజన్‌కేంద్రంలోని జనగామ జిల్లా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ద్వారానే మన హక్కులు కాపాడబడుతున్నాయని, నియోజక˘వర్గంలోని ప్రతీ గ్రామంలో పునాదులు లేని పార్టీలను తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచానచరు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన మాటవినని ప్రజా ప్రతినిధులపై ఐటీ, సీబీఐ, ఈడీ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం జరుగు తుందన్నారు. ఆనా3దు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతోమంది పోరాటం చేస్తే నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడినడ అడ్డుపడి ఎంతోమందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆనాటి సీఎం జలయజ్ఞం పేరుతో వేలకోట్లుమింగారని విమర్శించారు. ఆనాడు వైఎస్ఆర్, జగన్మోన్‌రెడ్డి, షర్మిళ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నవారేనని ఇవాల తగదునమ్మ అని షర్మిళ పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. షర్మిలకు జగన్మోహన్‌రెడ్డితో విబేదాలు ఉంటే ఆంధ్రాలో పాదయాత్రలు చేయాలిగాని తెలంగాణలో పాదయాత్రలు చేయడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణలోపాదయాత్ర చేస్తున్న షర్మిళకు లక్ష్మీపార్వతికి పట్టిన గతే పడుతుందన్నారు. ఆదివారం 36మంది లబ్ధిదారులకు 18లక్షల 18వేల విలువగల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ రాష్ట్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే అత్యధికంగా తన ద్వారా అందించడం జరిగిందని, నెలకు వందమందికి సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులతోపాటు 15మందికి ఎల్ఓసీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రజలకు రక్షణ ఉంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన



అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోల సారంగపాణి, మణెమ్మ, యాదగిరి, బాబు, ఎడ్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, బూర్ల లతాశంకర్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## కోనేటిస్వామికి విశిష్ట గ్రామీణ సేవాజ్యోతి అవార్డు

*బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్‌లో తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల పదవ వార్షికోత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక, పోలోజు మోహన్‌రావు, పోలోజు రాజ్‌కుమార్ ప్రభుత్వ చీఫ్ విపన దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా విశిష్ట గ్రామీణ సేవాజ్యోతి ఉత్తమ సర్పంచ్‌గా కోనేటి స్వామిని అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో చేసిన సేవలను గుర్తించి ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికచేసినందుకు అలాగే మరింత ఉత్సాహంతో ముందుకెళ్లి గ్రామ అభివృద్ధికోసం కృషిచేస్తానని తెలిపారు.



# కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

*కోదాడ రూరల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

టిఆర్ఎస్‌పై పూర్తి భరోసాతో వలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని రేపాల మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుం దన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. వారితో పాటు 10 కుటుంబాలు పార్టీలో చేరారు. అనంతరం రేపాలకు చెందిన పాముల రాఘవేందర్‌ను సోషల్ మీడియా కన్వీనర్‌గా నియామకం చేస్తూ నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, ఎంపిటిసి సోమపంగు మోహన్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆదిరెడ్డి. మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, పొనుగోటి రంగా, సత్యనారాయణ, రామకృష్ణ, సంగిశెట్టి గోపాల్, చంద్రయ్య, బంగారు సత్యనారాయణ, బెజవాడ సీతారాములు, దేవరం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన కల్వర్టు రాకపోకలకు ఇబ్బంది



*నడిగూడెం, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

ప్రధాన రహదారిపై కల్వర్టు దెబ్బతినడంతో అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్ర యాణీకులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సదరు కల్వర్టు ద్వారా ప్రయాణిస్తున్నారే తప్ప పట నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. 13-బి కోమరబండ మేజర్ కాలువకు అనుబంధంగా ఉన్న మరో కాలువ మండలంలోని రామాపురం గ్రామం మీదుగా నిర్మించారు. ప్రధాన రహదారిపై కాలువ నిర్మించి కల్వర్టు ఏర్పాటు చేశారు. ఒక వైపు కల్వర్టు పూర్తిగా దెబ్బతిన్నది. ఇరువైపులా ఇనుప తడకలు లేక పోవడంతో ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. ఇరుకు రహదారి కావడం, కల్వర్టుకు ఇనుప తడకలు లేకపోవడం ప్రమాదకరంగా మా రింది. ఏ మాత్రం అప్రమత్తంగా వాహనాలు నడిపినా కాలువలో పడిపోయి ప్రమాదానికి గురి కాక తప్పదు. సదరు కల్వర్టు గుండా మండలం లోని ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణ స్తుంటాయి. బిజీగా ఉండే రహదారిపై కల్వర్టు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగు తుంది. కల్వర్టును కొంత మేరకు విస్తరించి ఇనుప తడకలు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగుతాయి. కల్వర్టు దాటేంత వరకు ఎదురుగా వచ్చే వాహనాలు నిలుపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కల్వర్టుపై వాహనాలను దాటితే ప్రమాదాలకు గురి కాక తప్పదు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని రామాపురం గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న కల్వర్టు మరమ్మత్తులు జరిపించి రెండు వైపులా ఇనుప తడకలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దుకై డిసెంబర్ 7న రాజ్‌భవన్ ముట్టడి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థ ద్వారా బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురి చేస్తుందని, గవర్నర్ వ్యవస్థ రద్దుకై డిసెంబర్ 7న సిపిఐ తలపెట్టిన రాజ్‌భవన్ ముట్టడికి అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల ద్వారా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ పాలనలో గవర్నర్ జోక్యం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను కొంత మంది గవర్నర్లు ముందుకు తీసుకుపోతున్నారని ఆరోపించారు. దేశంలో బిజెపి మూడవసారి అధికారంలోకి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. దాని కోసం రాష్ట్రాల్లో స్వతంత్రంగా నిర్వహించాల్సిన సంస్థలను నిర్వీర్యం చేస్తూ వారి చెప్పు చేతల్లో




పెట్టుకొని వాళ్లకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల మీద నయానా భయాన వారి వైపు తిప్పుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఆఖరికి గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వం చేస్తున్న నిర్ణయాలను ఆమో దించకుండా నెలల తరబడి బిల్లులు డ్రా చేయకుండా గవర్నర్ రాజ్ భవన్‌లో పెండింగ్‌లో పెట్టు కుంటున్నారని ఆరోపించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం కోసం ఈడీ, సిబిఐలతో బెదిరి ంపులకు పాల్పడుతుందని పేర్కొ న్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ డిసెంబర్ 26న 98వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎర్ర జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షత వహించగా ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, మందడి నర్సింహారెడ్డి, గురుజా రామచంద్రం, టి. వెంకటేశ్వర్లు, బొల్గూరి నర్సింహ, గిరి రామ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

*కోదాడ టౌన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

ప్రతిభ గల క్రీడాకారులకు అన్ని వేళలా ప్రోత్సా హం అందిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 34వ జాతీయ స్థాయి అండర్ -13 జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున సింగిల్స్ విభాగంలో ఆడి జాతీయ జట్టుకు ఎంపికైన కూచిపూడికి చెందిన భూక్యా నిశాంత్‌కు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి బ్యాడ్మింటన్ క్రీడలో సాధన చేసి జాతీయ స్థాయికి నిశాంత్ ఎదగడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. నిశాంత్ జాతీయ స్థాయిలో రాణించి




అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. బ్యాడ్మింటన్ క్రీడతో నిశాంత్ కోదాడ పేరును రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు క్రీడాకారునికి రూ. 20016 ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భూక్యా నాగేశ్వరరావు, నాగమణి, రంగారావు, గ్రామ పెద్దలు, వారి బంధువులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు పట్ల హర్షం

*మునగాల, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేయడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్పోరేట్ స్థాయిలో ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతమైన కొక్కిరేణిలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజల పక్షాన ఆయన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పాముల రాఘవేందర్ నియామకం

*మునగాల, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

మండలంలోని రేపాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పాముల రాఘవేందర్‌ను టిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివిధ గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్‌లను నియామకం చేస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తన నియామకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, సుంకర అజయ్‌కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సోమపంగు మోహన్‌రెడ్డి, పల్లి ఆదిరెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బత్తుల ఉషా శ్రీనివాస్, సీతారాములు, వీరస్వామి, ఆలగడప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన కిట్స్ విద్యార్థిని

*కోదాడ రూరల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*



యూనివర్సిటీల మధ్య నిర్వహించనున్న సౌత్ జోన్ చెస్ పోటీలకు జెఎన్‌టియు హైద్రాబాద్ పరిధిలో చెస్ పోటీల్లో కోదాడ కిట్స్ మహిళా ఇంజ నీరింగ్ కళాశాలకు చెందిన బి. మౌనిక ఎంపికైంది. ఈ నెల 3న హైద్రాబాద్ జెఎన్‌టియులో జరిగిన ఇంజనీరింగ్ కళాశాల చెస్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించగా ఎంపికైన ఆమె ఈ నెల 15న బెంగు ళూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో యూనివర్సిటీ తరపునన మౌనిక ప్రాతినిధ్యం వహించనుంది. మౌనికను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, పిడి బాదిని శ్రీను, కళాశాల సిబ్బంది అభినందించారు.

# సైన్స్ ప్రదర్శనకు తరలివెళ్లిన విద్యార్థులు

*మునుగోడు, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*



జిల్లా కేంద్రంలోని డాన్‌బాస్కో పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు తరలివెళ్లి ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఇన్స్పైర్ అవార్డు ప్రదర్శనలో మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి పందుల చరణ్‌తేజ, గైడ్ టీచర్ కల్లూరి స్వామి, ప్రధానోపాధ్యాయుడు సహాయంతో కరోనా బజార్ జిల్లా ప్రదర్శనకు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని తెలుగు ఉపాధ్యాయుడు గేర నర్సింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసి దాదాపు రెండు సంవత్సరాలు పాఠశాలలు, కళాశాలలు పనిచేయక విద్యార్థులు చాలా నష్టపోయారన్నారు. కరోనాను ఏ విధంగా కట్టడి చేయాలో ప్రజలకు రాకుండా చేసేటటువంటి కరోనా బజార్‌ను తయారు చేయడం అభినందనీయమని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అక్షర, దివ్యశ్రీ, దీపిక, అంజలి, అక్షిత, వెన్నెల, తులసి, అభిరామ్, భాను ముఖేష్, అశోక్, తిరుమలేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 04 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ఏరా ్వటు చేయాలని పలువురు డయాలసిస్ రోగులు ప్రభుత్వాన్ని కోరుతునా ్నరు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ వెళ్లి డయాలసిస్ చేయించుకోవడం ఇబ్బందికరంగా ఉందని, నేరేడుచర్ల మండలకేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుపై హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు దృష్టి సారించి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయించాలని డయాలసిస్ రోగులు జానీ, నారాయణరెడ్డి, క్రిష ్ణయ్య తదితరులు పాల్గొ ్గనా ్నరు.

## మండలం కోసం కొనసాగుతున్న జేఏసీ దీక్ష

**రాజాపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు ఆదివారం117 వ, రోజు చుట్టుఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో రాళ్ళజనగాం గ్రామనివాసులు తొడిమే రవీందర్ రెడ్డి , కలకుంట్ల కొమురయ్య, చల్లురుచిన్నపోచయ్య, చిన్నగౌరయపల్లి గ్రామఉపసర్పంచ్ గంజిపాండు, బల్లకౌసల్య ,కటకంగణేష్, కటకంనగేష్, గోళికిరన్, చెన్న నర్సి ంగరావు, బండరిరాజు, లెల్లపాటి పాపరెడ్డి, శ్యామలభాస్కర్, పాము సత్తయ్య, ఆడెపుశ్రీశేలం, కటకం చిన్న వెంకటేష్, ఎలాగందులు శ్రీనివాస్, కందుకూరి నాగరాజు ,తుంగ బలరాజ్ మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం

**పెన్‌పహాడ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో తొమ్మిదవ మహాపడి పూజ సందర్భంగా గురుస్వామి చెరుకుపల్లి నాగేశ్వర రావు ధర్మపత్ని ధనలక్ష్మి ఇంటి ఆవరణలో అయ్యప్పలకు ఆది వారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అంతకంటే ముందుగా వేద పండితులు ఆమంచి ఉపేంద్ర శర్మ , శ్రీ విగ్నేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు జరిపి, వారి కుటుంబ సభ్యులను స్వాములను ఆశీర్వదించారు అన్నదాన ప్రబువైన చెరుకుపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని ధనలక్ష్మి, నాగార్జున, మౌనిక, నేత్ర కుటుంబ సబ్యులను గురుస్వాములు, అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గురు స్వాములు రామినేని వీరయ్య, బట్టిపల్లి నాగయ్య, పిట్ట వెంకటేశ్వర్లు, బెక్కం మధు, సతీష్, అభి, ఎర్రయ్య, సాయిలు, చెరుకుపల్లి సావిత్రమ్మ, ఎరకలి జయమ్మ, జడ మంగమ్మ, గుండు రేణమ్మ, మల్లెపల్లి పున్నమ్మ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పెన్‌పహాడ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 14 ,15, తేదీలలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎం ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. జస్టిస్ ఉషా మెహర కమిషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రిపోర్టు కేంద్ర ప్రబుత్వానికి పంపించినప్పటికీ 14 సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ ప్రధాన పార్టీలు ఎస్సీ వర్గీకరణకు బిల్లుకు మద్దతు తెలిపినప్పటికీ బిజెపి ప్రబుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 14 నదీక్ష ,15న మహాధర్నా జంతర్ మంతర్ వద్ద దీక్ష మహా ధర్న నిరసన కార్యక్రమాన్ని మాదిగలు, మాదిగ ఉపకులాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్య మాదిగ, జిల్లా నాయకులు బాష్పంగు సత్యం, నియోజకవర్గ ఇన్చార్జి కత్తి ఉపేందర్ మాదిగ, మండల అధ్యక్షుడు గూడపూరి ఉపేందర్, పట్టణ నాయకులు వల్దాస్ శంకర్ మాదిగ ,మామిడి కృష్ణ, రణపంగ సోమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**తుంగతుర్తి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



గత ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని జిల్లా కాంగ్రెస్ నాయకులు అనపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చలేదని అన్నారు. ముఖ్యంగా తుంగతుర్తి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని. రుద్రమ చెరువును రిజర్వాయర్ గా చేస్తామని హామీ ఇచ్చి మర్చిపోవడం దారుణం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మరుగుదిడ్లు నిర్మిస్తామని చెప్పి ఇంతవరకు చేపట్టలేదన్నారు. . తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదన్నారు. బస్టాండ్ ను పట్టించుకునే నాధుడు కరువయ్యారని అన్నారు. మద్దిరాల మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణం చేపట్టామని శంకుస్థాపన చేసి పాలాభిషేకం చేశారే తప్ప ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు ఎమ్మెల్యే కిషోర్ ఇచ్చిన హామీలను నేటికీ నెరవేరే లేదన్నారు. దళిత బంధు పథకంలో అవకతవకలు నడుస్తు న్నాయని ఆ పథకంలో దళారీలు లబ్ధిదారుల వద్ద మూడు లక్షలు పైగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకం టిఆర్ఎస్ పార్టీకి నాయకులకు తప్ప వేరే వ్యక్తులకు ఇవ్వడం లేదన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అజయ్ . సురేష్, సతీష్, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి

**-ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**

**, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి అని దేవరకొండ శాసన సబ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ పండుగ సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతనతో మానసిక ప్రశాంతత అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రబుత్వం దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట వేసింది అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సబ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దిండేటి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, ఎంపీటీసీ ముత్యాల చంద్రశేఖర్, గుండెబోయిన మల్లేష్, కేతవత్ శంకర్ నాయక్, బొద్దికురా మహాలక్ష్మీయ్య, ముత్యాల రవి, మకట్ లాల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన

**తుంగతుర్తి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



వంద పడకల ఆస్పత్రి పై స్థానిక శాసనసబ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఏర్పాటుపై కృత నిశ్చయంతో ఉన్నారని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుపై బిజెపి నాయకులు నాయకులు చేస్తున్న నిరసన దీక్షతో ఒరిగేదేమి లేదని అన్నారు. త్వరలో రాష్ట్ర మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, గత పాలకుల నిర్లక్ష్యంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలు నేడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు, విద్యుత్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రభుత్వ పాలన నడుస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుస్తుందని బీజేపీ నాయకులు ప్రజలను మాయ మాటలతో మభ్య పెడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, పూసపెల్లి శ్రీనివాస్, మొగలగాని వంశీ, గోపగాని వెంకన్న, చంటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ ్య వర్ధంతిని ఆదివారం నే రే డ ు చ ర్ల లో వాసవీక్లబ్, వనితాక్లబ్, ఆర్యవైశ ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు మురారిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, కోశాధికారి ఉప ్పల పుల్లయ్య, మాజీ అధ్యక్షుడు ఊటూ ్కరి నటరాజ్, వాసవిక్లబ్ సభ్యులు మాశెట్టి సైదయ్య, తడకమళ్ల పరమేశం, గజ్జె ్జల కోటేశ్వరరావు, కొత్త లక్ష్మణ్, నీలా రామ్మూర్తి, మాశెట్టి అమరలింగం, గందె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో మహా సౌర యాగం

**అర్వపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి మహా సౌర యాగం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ద్వాదశ ఆదిత్య క్షేత్రం రోజు కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున స్వామికి అభిషేకం, అర్చన, అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారాపు జనార్దన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఎంపి నామా

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఎంపి, లోక్‌సభపక్ష టిఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం రాజేశ్వరపురం గ్రామం నందు దాదాపు రూ.25 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న

పిఏసిఎస్ భవనం, గోదాం నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డితో కల్సి ఆయన శంఖుస్థాపన చేసారు. ఆతర్వాత గ్రామానికి చెందిన దండా కిషన్‌రావు, స్వరూపారాణి దంపతుల కుమారుడు దుర్గాచరణ్, హేమంత్‌సాయి నూతన దంపతులను ఎంపి నామా నాగేశ్వరరావు

ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని చెరకు తోటలను ఎంపి నామా నాగేశ్వరరావు పరిశీలించారు. అలాగే, మంద్రాజుపల్లి గ్రామం నందు తాటికొండ సీతారామయ్య జ్ఞాపకార్ధం నిర్మిస్తున్న నూతనంగా నిర్మిస్తున్న గ్రంధాలయం భవన నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల



నాగభూషణం, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్‌ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, స్ధానిక వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ నంబూరి శాంత, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ ఛైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివారావు, నేలకొండపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ కోటి సైదారెడ్డి, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ సూరపనేని రామకృష్ణ, రాజేశ్వరపురం పిఏసిఎస్ ఛైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, వైస్‌ఛైర్మన్ అడపాల రవీందర్, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, దండా రంగయ్య, జటంగి వెంకన్న, బోనగిరి కిరణ్, మంకెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
రాష్ట్ర సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని జన్మదినోత్సవం వేడుకలు ఆదివారం నేలకొండపల్లి నందు యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డ్‌కేక్‌ను యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకట్‌చేసి అందరికి పంచారు. అనంతరం స్ధానిక పిహెచ్‌సిలో రోగులకు ఆయన పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు జిల్లపల్లి నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, మామిడి కృష్ణ, భూక్య రవి, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాద్, పెద్దపాక ముత్తయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 31వ,రోజు ఆదివారం పడిపూజ నిర్వహించారు.దగ్గుపాటి సైదులు, సుజాత వారి కుమార్తె మేఘన ,కన్నమాల వెంకన్న, బాయమ్మ అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో పడిపూజ ,అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కన్నమాల రాంబాబు, భాగం రామారావు, కన్నమాల వెంకటేశ్వర్లు, కామా వెంకటేశ్వర్లు, తాతా నరేష్, గొట్టం మురళి, గుగ్గిళ్ళ రవి, కాశీబోయిన నవీన్, తిరుపతయ్య, దుంపటి ఉపేందర్, నిఖిల్, సతీష్, బంజర వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముచ్చర్ల పంచాయతీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
ముచ్చర్ల గ్రామ పంచాయితీలో నర్సరీలో మొక్కలు పెంచుటకు గాను బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ఆదివారం నిర్వహించారు.అట్టి పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ప్రారంభించారు.నర్సీ పనులను ముమ్మరంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. హరితహారంలో పంచాయతీని ఆదర్శంగా నిలపడమే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదును తనిఖీ చేసిన కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*
ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం క్షేత్రస్ధాయిలో తనిఖీలు చేశారు. కలెక్టర్ నగరంలోని జిల్లా విద్యాధికారి, జిల్లా అటవీ అదికారి కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి బూత్ స్ధాయిల అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకొనేలా, 17సంవత్సరాలు నిండినవారు ముందస్తు నమోదులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వారీగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులను, దివ్యాంగులను ట్రాన్‌జెండర్‌లను ఓటర్లుగా నమోదు చేయలని అన్నారు. అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండే వారు అంటే, ఇంటర్ 2వ సంవత్సరం, ఆపై చదివేవారిని ముందస్తుగా ధరఖాస్తును ఇవ్వడం కానీ, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఫామ్-6 ద్వారా నూతన ఓటర్లను నమోదు, పామ్ 6 (బి), పామ్ 7, పామ్ 8 ద్వారా ఓటర్ల జాబితా వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతున్నదని ఆయన వివరించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి సర్వే ద్వారా ఓటర్ నమోదు చేయాలని, అర్హులైన కొతనత ఓటర్ల పేరు వివరాలతో జాబితా తయారు చేసి, వారందరు నమోదయ్యేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుండి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బూత్ స్ధాయి అధికారులతో వారి వారి పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది...? ఎంత మంది కొతనత ఓటర్ల నమోదుకు అవకాశం ఉంది...? ఎంతమంది మరణించిన వారు...? వేరే ప్రాంతానికి షిఫ్ట్ అయినవారు ఉన్నది...? గరుడ యాప్ ఉపయోగిస్తున్నది...? అడిగి తెలుసుకున్నారు. ఇతర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉననన ఓటర్ల జాబితా ఇవ్వాలన్నారు. ఓటరుగా నమోదు చేయాల్సిన వారి జాబితాను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గొల్లబజార్‌లో ఇంటింటికి వెళ్ళి, ఇంట్లో ఎందరు ఉన్నది..? 17సంవత్సరాలు నిండిన వారు...? కొత్తగా వివాహం అయి వచ్చిన వారు...? ఓటు హక్కు ఎందరికి ఉన్నది...? లేని వారు నమోదు చేసుకున్నది...? లేనిది...? అడిగి తెలుసుకున్నారు. 17సంవత్సరాలు నిండిన వారి నుండి ముందస్తు ధరఖాస్తులు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, బూత్ స్ధాయి అధికారులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రాస్తారోకో

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*




అసంఘటితరంగ కార్మికులకు చట్టబద్దమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం నేలకొండపల్లి నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కమిటి కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సంఘం నాయకులు కటకం శ్రీను, దాసరి వంశీ, కటకం రామారావు, పేరం శ్రీను, రాము, మేకల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలక్టర్

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
ఆచార్లగూడెం, ముజ్జుగూడెం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ మధుసూదన్, డిసివో విజయలక్ష్మీ, జేడి విజయనిర్మల, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల ఏవో ఎస్‌వికే నారాయానరావు, సివిల్ సప్లయ్ ఆర్ఐ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



# రంగనాథ రంగశాలలో నాగార్జునసాగర్ డ్యాం పోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయండి

<u>*నాగార్జునసాగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*</u>
నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని రంగనాథ రంగశాలలో నాగార్జునసాగర్ డ్యాం పోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. ప్రస్తుతం రంగనాథ రంగశాల ఒక అనాధలా మారింది. ప్రాంగణమంతా తుమ్మచెట్లు, పిచ్చి మొక్కలతో నిండింది. అది వివిధ జంతువులకు ఆవాసంగా మారింది. జనావాసాల మధ్య ఉన్న దాంట్లో అసాంఘిక కార్యక్రమాలకు ఆవాసంగా మారింది. గత పుష్కరాల సమయంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రంగనాథ రంగశాల వినియోగమునకు తీసుకొచా ్చరు. నేడు అది శిథిలావస్థకు చేరుతుంది. ఒకప్పుడు ఈ ఆడిటోరియంలో నిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలకు, సభలో సమావేశాలకు అనుకూలంగా ఉండేది. సీని కళాకారుల నుండి రంగస్థల కళాకారులు సాహిత్య గెస్టులు నిర్వహించేవారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ



ఆడిటోరియం నేడు కళా విహీనంగా మారంది. ఇప్పటికైనా అధికారులు దాని గురించి ఆలోచించి వినియోగంలోకి తేవాలని స్థానిక ప్రజలు పర్యాటకు కోరుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి

<u>*నాగార్జునసాగర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*</u>
తెలుగు రాష్ట్రాలైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 15వ ముఖ్యమంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడు నాగారు ్జనసాగర్ వర ్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. హిల్‌కాలనీలోని జయశంకర్ భవన్లో ఏర్పాటు చేసిన రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు, గవర్నర్‌గా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు సాంబశివరావు,



మంచికంటి కిషోర్‌బాబు, రాము, వీరయ్య, నాగశ్రీను, మిట్టపల్లి శ్రీనివాసులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని సన్మానించిన ఎంపిటిసి

<u>*నకిరేకల్,04, డిసెంబర్, ప్రభాతవార్త:*</u>
చందుపట్ల గ్రామ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మివెంకన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో వివిద హోదాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పలువురికి సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేసిన గోనె నాగమణి నరసింహారావు ఇటీవల సూపర్వైజర్ పదోన్నతి పొందినందుకు గాను , అదేవిదంగా గ్రామంలో వంద రోజుల పినలో వికలాంగులకు వందశాతం పనిదినాలు కల్పించిన గ్రామ సెక్రటరీ శంకర్ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుపొందినందుకుగాను,ఇటీవలే డాక్టరేట్ పట్టాపొందిన గ్రామవాసి టంగుటూరుసైదులును గ్రామస్తుల తరుపున ఎంపిటిసి ఘనంగా సాన్మానించారు.అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ ఎంతో పట్టుదల ,కృషితో పదోన్నతి పనిచేసి తమతమ విధులలో ప్రతిభను చూపి గ్రామానికే పేరు తెచ్చిన వారిని సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగాన్వడీ టీచర్



సూర్యకళ,నర్సింగ్ సోమేశ్వర్,తండు శ్రీను,నర్సింగ్ సత్తయ్య,గోనె నరసింహారావు,వివేకానంద యువజన మండలి అధ్యక్షులు బెజవాడనరేష్,సభ్యులు జె. వెంకటేశ్వర్లు, తండు నాగరాజు,పుట్ట సైదులు,కొల్లు శ్రీకాంత్,బుడిగె సోమేష్,పుట్ట సాయి,రాజశేఖర్, కె.సైదులు,బి.మహేష్,నిమ్మల నవీన్,మెన్స శంకర్,గ్రామ పంచాయితీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చర్చ్ పురుద్ధరణ పనులకు శంకుస్థాపన

<u>*కేతేపల్లి, 04డిసెంబర్,ప్రభాతవార్త:*</u>
నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలంలో వివిద అభివృద్ధి నిర్మాణ పనలుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు.ఆదివారం చర్స్ పరిశుద్ధ జపమాలమాతా దేవాలయం పురుద్ధరణ పనులను ప్రారంభించారు.అదేవిదంగా స్మశానవాటిక ప్రహరీగోడ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7సంవత్సరాలుగా సాధించలేని పనులను ఇప్పుడు సాధించుకోవడం జ రిగిందని,సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సం తోషంగా ఉన్నారని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిదంగా సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.సర్వమతాలను గౌరవిస్తూ అన్ని మతాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని, మతాల పేరిట చిచ్చు పెడుతున్న మతతత్వ పార్టీలను తిప్పికొట్టాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరువాత



క్రిష్టియన్‌లను అన్ని విధాల ఆదుకుంటున్న సిఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని కోరారు.కేతేపల్లి సమాధులవరకు సిసి రోడ్లును ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ ప్రజా ప్ర ్తి నిధులు,కేతేపల్లి చిర్చ ఫాధర్ ఎం. ఫ్రాన్సిస్,గ్రామ ,నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొ ్గన్నారు.

# మండల అభివృద్ధికి నిరంతరం కృషి

<u>*నార్కట్‌పల్లి,డిసెంబర్ 4 ప్రభాతవార్త*</u>
నకిరేకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి నిరంతరం శ్రమించడమే కాక తన సొంత మండలమైన నార్కట్‌పల్లి అభివృద్ధికి అలుపెరగక కృషి చేస్తున్నారు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో దాదాపు ప్రతిరోజూ ప్రాత:కాలం నుండే ప్రజాసేవకు సిద్ధమవుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా మన్నలను పొందుతున్నారు.నార్కట్‌పల్లిని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచాలన్న ఆయన కృషి ఫలితంగానే రహదారి విస్తరణకు ముఖ్యమంత్రి చొరవతో 22 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు.అంతే కాకుండా మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడానికి కృషి చేస్తున్నారు.రోజూ లాగే ఆదివారం కూడా పట్టణ వీధులలో మార్నింగ్ వాక్ చేస్తూ అందరినీ పలకరిస్తూ వారి వారి



సమస్యలను అడిగి తెలుసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులకు సూచించారు.అన్ని వీధులను కలియ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగారు.రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయించినందుకు ప్రతీ ఒక్కరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు, విసతరణలో భాగంగా జీవనాధారం కొల్పోనున్న చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట పట్టణ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు ,గ్రామస్థులు ఉన్నారు.

# ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలి

<u>*పెద్దవూర, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*</u>




ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ కెవి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తప్పులు సరిచేసుకునుటకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక ్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. జాబితాలో ఎవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలన్నారు. పెద్దగూడెం, శిరసనగండ్ల, తమ్మడపల్లి, కొత్తలూరు, బిఎల్‌ఓలకు ఓటర్ ప్రక్రియను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఎల్‌ఓలు, జి కుసుమ, జ్యోతి, నర్సమ్మప్రసాద్, కోట అంజి, యువకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణి

<u>*త్రిపురారం,04డిసెంబర్ ప్రభాతవార్త*</u>



తిప్రురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామానికి చెందిన కె.సత్యనారాయణకు 60వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం ఎమ్మెల్సీ ఎంసికోటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యానికి చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన పోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

<u>*త్రిపురారం,04, డిసెంబర్,ప్రభాతవార్త:*</u>



మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 7న జరిగే బిసి విద్యార్థి యువజన పోరు యాతను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో పోరను యాత్ర ప్స్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలలమూరునుండి పట్నం వరకు 42 రోజుల పాటు బహిరంగ సభల ద్వారా పోరు యాత్ర నిర్వహిస్తునట్లు తెలిపారు.జనవరి 8న బిసి విద్యార్థి యువజన మహా సమ్మేళనం పేరుతో మహా సభ ఉంటుందని,ఈ సభలను నిర్వహించేందుకు సన్నాహక సమావేశాలలో భాగంగా ఈ నెల 2నుండి ఈ యాత్ర ప్రారంభించినటుల ఆయన ఆయన తెలిపారు 6న తిప్రురారం నుండి మిర్యాలగూడకుఈ యాత్ర చేరుకుంటుందని అన్నారు.ఈ కారక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బచ్చలకూరి దామోదరన్, నర్సయ్య సైదులు, రాఘవేందర్,వెంకన్నగౌడ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కటుంబానికి ఆర్థిక సహాయం

<u>*త్రిపురారం,04, డిసెంబర్,ప్రభాతవార్త:*</u>
సమగ్రసర్వశిక్ష ఉద్యోగుల సహకారంతో ఇటీవల మృతి చెందిన లతీఫ్ కుటుంబాకి ఆదివారం సంబందిత ఉద్యోగులు విరాళాలు సేకరించిన రూ.25వందలు ఆర్థిక సాయం లతీఫ్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పిలు శ్రీనివాస్,ఎజానీపాషా,సిఆర్‌పిలు బుర్రి బాలయ్య,నామా రాముతోపాటు డాటా ఎంటీఆపరేటర్ సలీం పాల్గొన్నారు.



# భారీ చేరికలతో పార్టీలో పెరుగుతున్న జోష్

## అభివృద్ధిలో భాగం కావాలని టీఆర్ఎస్ వైపు పరుగులు

నార్కట్‌పల్లి,డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి అద్వితీయమైనదని ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడుస్తూ బంగారు తెలంగాణ సాధనలో తాము భాగం కావాలనే టీఆర్ఎసలో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన 80 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆయన సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారందరికీ ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర



పార్టీలనుండి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరుతున్నారని, ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలతో , కొత్త చేరికలతో పార్టీలో జోష్ పెరుగుతుందని ఆయన అన్నారు.పార్టీలో చేరిన వారిలో మాజి ఎంపిటిసి భాషపాక పాపయ్య, పిల్లి జానీ, మాగి పాపయ్య, భాషపాక నవీన్, చిలుకూరి రవి, చింత జాని, కట్ట స్వామి తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, షాపల్లి సర్పంచ్ ఉపేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం

నార్కట్‌పల్లి,డిసెంబర్ 4 ప్రభాతవార్త

గత ఎన్నో సంవత్సరాలుగా పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా ఇరుకుగా ఉన్న రోడ్లను విస్తరించాలనే నార్కట్‌పల్లి పట్టణ ప్రజల చిరకాల కోరిక స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కృషి తో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల చొరవతో సఫలీకృతమయి 22 కోట్ల రూపాయల నిధులు డబల్ రోడ్డు, డివైడర్లు, డ్రైనేజీలు మరియు సెంట్రల్ లైటింగ్ తదితర పనులకు మంజూరు అయ్యాయి.నిధులు మంజూరు చేయించడానికి ఎమ్మెల్యే చిరుమర్తి చేసిన కృషి పట్ల మండలమంతటా హర్షాతిరేకాలు వెల్లివిరిసాయి.నియోజకవర్గ అభివృద్ధికి అర్నిషలు కృషి చేస్తున్న చిరుమర్తికి శనివారం నార్కట్‌పల్లి మండల మరియు పట్టణ ప్రజల తరఫున పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమేర్తి ఆధ్వర్యంలో ఆయనకు శాలువాలతో మరియు పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సన్మానించిన వారిలో ఎంపిటిసిలు దుబ్బాక పావని శ్రీధర్, పుల్లెంల



ముత్తయ్య, వార్డు సభ్యులు దుబ్బాక రాంమల్లేష్, మేడబోయిన శ్రీను, పార్టీ నాయకులు బొబ్బలి దేవేందర్, కొండల్ రెడ్డి, నాగరాజు, జాని, బండారు శ్రీనివాసులు, దాచెపల్లి రవి, టీఆర్ఎస్ పట్టణ శాఖ యువజన అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, రాధారపు భిక్షపతి, బొబ్బలి శ్రవణ్, కృష్ణ, చాంద్ పాషా , లింగస్వామి,మల్లేష్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప మహాభిషేకం,పడిపూజామహోత్సవం

నల్లగొండ కల్చరల్,4డిసెంబర్,ప్రభాతవార్త:

పట్టణంలోని దేవరకొండ రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప మహాభిషేకం,పది నెట ంబడి పూజా మహోత్సవం నోముల శ్యామ్ గురుస్వామి,కలిశాన్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర భంగా స్వాములు భజన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో మన్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఐతగోని యాదయ్య,



సహదేవరెడ్డి, పులకరం సత్యనారాయణ,సంతోష,పులకరం వెంకటేశం, అశోక్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో బిసిలకు అవకాశం కల్పించాలి: పరమేష్

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బిసిలకు అవకాశం కల్పించాలని బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు అదివారం స్థానికంగా ఏరా ్వటు చేసిన సమావేశంలో అయన మాటా ్లడుతూ త్యాగాల పునాధుల మీద తెలంగాణ రాష్ట్ర నిర్మాణం జరిగిందని, త్యాగాలు అధికశాతం బడుగు బల హీనవర్గాలేనన్నారు. చట్ట సభల్లో ప్రాతినిధ్యం లేని కులాలకు నామినేటెడ్ పదవులు కల్పిస్తే్తరా జకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత ్వం అన్ని విధాల అదుకోవాలని, సామాజిక చైతన్యం పెంచేందుకు త ్వరలో బిసి ఉదో ్యగుల సంఘం అధ ్వర్యంలో సమావేశాలు నిర ్వహిసా ్తమన్నారు. ఈ సమావేశంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పసుల కాశీయాదవ్, యోగేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సదుయాల కల్పనే లక్ష్యం

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర ్గంతో పాటు మున్సిపాలిటీలో అవసరమైన నిర్మాణాలను చేపటి ్ట ప్రజలకు మౌళిక సదుపాయాలు కలి ్పంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం స్థానిక నందిపాడు టూ ఐలాపురం, అద్దంకి హైవే నుండి గోగువారిగూడెం అదే విధంగా రవీందర్‌నగర్ మీదుగా రైలే ్వస్టేషన్ వరకు రూ.9.6కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు ఎమె ్మల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ ్వర్‌రావు(విష్ణు)తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం కెసిఅర్‌కు, ప్రజలు అన్ని వేళలా మద్దతు అందించాలని కోరారు. డిఈ సాయిలక్ష్మి, కౌని ్సలర్లు ఉదయ్‌భాస్కర్, మల్గం రమేష్, జావిద్‌తో పాటు నవాబ్, సైదిరెడ్డి, దినేష్, గోవింద్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

## ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు

నల్లగొండ,04డిసెంబర్,ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని శివాజి నగర్‌లో శ్రీసాయి ఫిజియోథెరపీ క్లీనిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఫిజియోథెరపి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్. సైదయ్య మాట్లాడుతూఆర్థోపెడిక్ న్యూరో ఆపరేషన్ చేయించుకున్నవారికి ఆపరేషన్ అనంతరం ఫిజయోథెరపీ ఎంతో అవసరమని అనానరు. మోకాళ్లు, నడుము నొప్పులు ఉన్నవారికి తమ క్లీనిక్‌లో అతి తక్కువ ఖర్చుతో ఫిజియోథెరఫీ చేయడంచేయడం జరుగతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. పుష్ప, సిబ్బంది ఝాన్సీ,అశ్విని,నవీన్, సురేష్, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. జరుగుతుందని తెలిపారు.

## టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎంపిక

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 4 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) మిర్యాలగూడ మండల అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాలా ్వయి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మల్గిరెడ్డి ప్రతాపరెడ్డిలను స్థానిక టీచర్స్ భవన్‌లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కనీ ్వనర్ జిల్లా ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు మోరా ్తల శ్రీనివాస్‌రెడ్డి, అడావత్ చిన్నవెంకన్న, జిల్లా క్రీడల విభాగ కన్వీనర్ సురేందర్‌రెడి, సైదులు, ప్రశాంతి, శ్రీనివాసచారి,కోటానాయక్, అర్.అమరయ్య, పి.మంగళనాయక్, రాగ్యా, జానయ్య, యోగేందర్, శ్రావణ్,విజయ్‌కమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సాంప్రదాయాలు కళల రూపంలో భవిష్యత్ తరాలకు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



భారత చరిత్ర, సాంప్రదాయాలను గానం రూపంలో, కళల రూపంలో భవిష్యత్ తరాలకు తెలపాలని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరుగుతున్న ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళలే వికాసానికి, విప్లవాలకు పునాది అని, ఈ మానవ నాగరికత వర్ధిల్లడానికి ఎంతో మంది కళాకారుల త్యాగాలు, బలిదానాలు ఉన్నాయని, వారందరికీ నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం కళాకారులు అందరు కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొట్టు బాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు, కళాకారులు పాల్గొన్నారు.

# 19న చలో ఢిల్లీ మాదిగల లొల్లిను విజయవంతం చేయాలి

### టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ

దేవరకొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ సాధన కోరుతూ ఈ నెల 19న జంతర్ మంతర్ వద్ద చలో ఢిల్లీ మాదిగల లొల్లిను గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా ఇన్చార్జి దర్శనం శివ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక ఐబి వద్ద చలో ఢిల్లీ మాదిగల లొల్లి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు హామీ నెరవేర్చలేదన్నారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పార్లమెంటు సమావేశాలలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు, లేనిపక్షంలో మాదిగలంతా ఉద్యమాలు, రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ లో ఉన్న ఉపకులాలు 59, ఈ ఉపకులాలకు ఏ,బి,సి,డి లుగా వర్గీకరణ చేస్తే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మాదిగలలో కూడా చదువుకున్న విద్యార్థులు ఉన్నారని వారికి సరైన ఫలాలు అందక కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారు, వెనుకబడ్డ మాదిగలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ అసెంబ్లీలో వర్గీకరణను ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. గతం నుండి ఇప్పటివరకు వర్గీకరణకు తాము అనుకూలంగా ఉన్నామని బిజెపి అనేక వేదికల మీద ప్రకటనలు చేసింది, మరోపక్క తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వర్గీకరణకు తాను కట్టుబడి ఉన్నామని వర్గీకరణ సాధించే బాధ్యత నాదేనని నిండు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ ప్రకటన చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎస్సీ వర్గీకరణపై ఎందుకు మాట్లాడడం లేదని, గతంలో ఇచ్చిన మాటకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని , చిత్తశుద్ధి ఉంటే వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎల్లేష్ కోరారు, వర్గీకరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువచ్చేందుకు 19 డిసెంబర్ 2022న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చలో ఢిల్లీ మాదిగల లొల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని , ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కరపత్రం ఆవిష్కరించిన వారు డిండి ఎంపిటిసి, టి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూషపాక వెంకటయ్య, దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, జంతుక విష్ణు, ఎర్ర విజయ్, కొమ్ము ఉదయ్, గోవర్ధన్, శ్రీశైలం , రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# భగవద్గీత పోటీలలో ప్రథమస్థానం సాధించిన ఈశాంత్

హుజూర్‌నగర్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లాకేంద్రంలో గీతా జయంతి మహోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీభగవద్గీత పోటీలలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిహెచ్.ఈశాంత్ యాదవ్ ప్రథమస్థానం సాధించాడు. ఈశాంత్ యాదవ్ గత సంవత్సరంలో జరిగిన పోటీలలో కూడా ప్రథమస్థానం సాధించడం విశేషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో రెండు సార్లు ప్రథమస్థానం సంపాదించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగావిద్యార్థి ఈశాంత్ యాదవ్‌ను పలువురు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రథమస్థానం సాదించిహుజూర్‌నగర్ ప్రత్యేకతను నిలపాలని కోరారు. భగవద్గీత పట్ల ప్రావీణ్యత సాధించేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు సిహెచ్.బాల సైదులు ఉమ దంపతులను అభినందించారు.

# 15వ రోజు చేరిన కాంగ్రెస్ వార్డు వార్డుకు పాదయాత్ర

### 165 కిలోమీటర్లు చేరుకున్న పాదయాత్ర ప్రజల నుండి విశేష స్పందన

సూర్యాపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

నిరుద్యోగులకు అవకాశం కల్పించేలా, వివిధ కార్మికులకు అనువైన ఆటోనగర్ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశానని హామీ ఇచ్చిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏళ్లు గడుస్తున్నా హామీలు నెరవేర్చడంలో కాలయాపన చేస్తున్నారని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని 31, 32వార్డు మున్ను,ఉజ్జు, బాబా, అఫ్రోజ్ ఆధ్వర్యంలోవార్డు వార్డుకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు కబ్జాలకు పాల్పటానికి ఆక్రమించుకున్న భూములను అధికారికంగా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని వెంటనే ధరణి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకుల కుటుంబాలు మాత్రమే ధనిక కుటుంబాలుగా మారాయని పేదల సమస్యలు మాత్రం తీయడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించే టిఆర్ఎస్ నాయకులు ఎవరు కనిపించడం లేదని పేదలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందన్నారు. సకలజనులు కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొస్తే ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు సీఎం కేసీఆర్ కనబడడం లేదా అని ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని ఆయన సూచించారు



.పంజాబ్ కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేసిన చెక్కులు బౌన్స్ కావడం సిగ్గుచేటని యావత్ తెలంగాణను అవమానపరిచే విధంగా సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. తన కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కుంభకోణంలో వందల కోట్లు అవినీతి పాల్పడినట్లు సిబిఐ నోటీసులు ఇచ్చిందని దీనిపైన సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఏ ఒక్క వార్డు మౌలిక సౌకర్యాలు లేవని వెంటనే ప్రతి వార్డులో చెత్తాచెదారం తొలగించాలని, మురుగునీరు తొలగించాలని, దోమల మందు పిచికారి చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో భాగంగా నాగలక్ష్మి అనే నిరుపేద మహిళలకు ఇల్లు కూలిపోయి ఇబ్బందులతో ఉండగా విషయం తెలుసుకున్న రమేష్ రెడ్డి తక్షణ సహాయంగా నగదును ఆర్థిక సహాయం అందజేశారు.

# ఘనంగా రోశయ్య ప్రథమ వర్ధంతి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త



ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, ఆర్యవైశ్య సామాజిక వర్గం నుంచి తెలుగునాట ఉన్నత రాజకీయ శిఖరాలను అధిరోహించి ఆర్యవైశ్య సంస్థల స్థాపకులు కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతిని స్థానిక కన్యకాపరమేశ్వరి సత్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొలిశెట్టి నర్సింహారావు, 4వ వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నర్సయ్య, ఓరుగంటి మట్టయ్య,దాసా నాగేశ్వరరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, బచ్చు రామారావు, పెండేల రామకృష్ణ, ఆర్యవైశ్య సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# హమాలీ కూలీలకు టీ షర్ట్స్ పంపిణీ

మఠంపల్లి డిసెంబర్ 04 ప్రభాతవార్త

ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని హమాలీ కూలీలకు రఘు అన్న చేయూత ద్వారా టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్య క్రమాలు చేపడుతున్నామని, విద్య, వైద్యం, దేవాలయాలు, నిరుపేద విద్యార్థులకు విద్య, దేవాలయాల నిర్మాణానికి ఆర్థికంగా చేయూత కార్య క్రమాలతో పాటు గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రానున్న రోజులలో అందరు రఘు అన్నకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రీ గోవిందు, ఓజో ఫౌండేషన్ సభ్యులు సుధాకర్, రామోజీ, సునీల్, నాగరాజు, సంతోష్, ఇస్మాయిల్, సిరాజ్, ఈశ్వర్, హమాలీలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం



అనంతగిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేయించేందుకు ప్రభుత్వం ఆదివారం నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. 2023, జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండే వారు కూడా నూతన ఓటర్‌గా నమోదు చేయించుకోవచ్చని బిఎల్‌వోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీ, మదార్‌సాహెబ్, కొండలు, సైదులు, సునీత, దేవేంద్ర, గంగా, జ్యోతి, వెంకటేష్, చంద్రకళ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 04 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తాం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిపిసిసి సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి కొండేటి మల్లయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని పూర్తిగా రద్దు చేయడంతో పాటు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు రైతు బంధు, రైతుభీమా ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మారులు చేర్పులు



చేయాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్, బొంత వెంకటయ్య, ఆదిమల్ల శంకర్, నాయకులు అల్లి సుభాష్ యాదవ్, జాన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మేకల మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం వెంకన్న, చర్లపల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త: ఆపద సమయంలో ఆదుకునే సీఎం సహాయ నిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన 66 మందికి సీఎం సహాయనిధి నుంచి రూ. 26.10 లక్షలు మంజూరయ్యాయి, ఆ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, పున్న వెంకటేశ్వర్లు, దసురు నాయక్, వల్లపు రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు,

# వ్యవసాయ కార్మిక మహాసభలను విజయవంతం చేయాలి

కట్టంగూర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు డిసెంబర్ 29..30.31 తెదిలలో ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు తెలిపారు. ఆదివారం రోజున కట్టంగూర్ మండల కేంద్రంలో బోజ్జ చిన వెంకులు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి ఉంటేనే ఆకుటుంబం అన్ని విధాలుగా ముందుకు పోతుందని భూ పంపిణీ ద్వారానే ఆర్థిక సమానత్వం వస్తుందని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ మిగులు భూములను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాలయాలకు, ప్రాజెక్టులకు, రోడ్లకు, పారిశ్రామిక వేతలకు వేలాది ఎకరాల భూములు సేకరిస్తు కారు చౌకగా కాంట్రాక్టర్ల కు కట్టబెడుతున్నారు కానీ పేదోడు తల దాచుకోవడానికి, ఉండడానికి ఇంటి స్థలము, సాగు చేసుకుని జీవించడానికి సెంటు భూమి ఇవ్వడానికి మాత్రం చేతులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సంఘం జిల్లాప్రదాన కార్యదర్శినారి ఐలయ్య నాయకులు పెంజర్ల సైదులు, చింతపల్లి లూర్ధుమారయ్య, కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు,రవినాయక్, చెరుకు పెద్దులు, అంకేపాక సైదులు, గుడుగుంట్ల రామకృష్ణ. అర్రూరి నర్సింహ. గద్దెపాటి ఇస్త్రారి, గుడుగుంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి అభిషేక మహోత్సవం

మల్లేపల్లి,04, డిసెంబర్,ప్రభాతవార్త:



స్తానిక రామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాదాయ సముదాయంలో ఆదివారం ఆంజనేయస్వామి పడిపూజా మహోత్సవం, అభిషేకాలు పరమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామివారిని గ్రామ పుర వీథుల్లో పల్లకి మహోత్సవాన్ని భజన బృందం ఆటపాటల మద్య అంగరంగవైభవంగా నిర్వహించారు.ఆంజనేయస్వామి మాలధారణస్వాములకు,భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమం దాత గంట గిరి సహకారంతో నిర్వహించారు.స్వామివారి కలశం, అమ్మవారి పట్టు చీరలను వేలం పాట నిర్వహించగా ,70వేలకుపైగా ఆదాయం సమకూరినట్లు దేవాదాయ శాఖ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలధారణస్వాములు, భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# కనుల విందుగా వైజ్ఞానిక ప్రదర్శనలు

నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ ఆర్‌బివిపి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన రెండోరోజు ఆహ్లాదకరంగా జరిగినది జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆధ్వర్యంలో 10మంది డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల




అధ్యాపకులు ప్రదర్శనలోని అంశాలను మూల్యాంకనం చేశారు.జిల్లా న లు మూలల నుండి ఈ ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థులు ఉ పా ధ్యాయులు వచ్చారు విద్యార్థులకు భవిష్యత్ అవసరాల కొరకు సుస్థిరాభివృద్ధి అనే అంశంపై సెమినార్



నిర్వహించారు. సాయంత్రం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీ పతి, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, యోగేంద్రనాథ్, అరుంధతి, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, జయరాములు, శ్రీనివాస్‌రెడ్డి వివిధ కమిటీల కన్వీనర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలకు కొండేటి సహాయం

కట్టంగూర్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలో పలువురి కుటుంబాలకు టిపిసిసి కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆర్థిక సహాయం అందజేశారు.ఈమేరకు ఆదివారం టిపిసిసి సభ్యులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరబోయిన నర్సింహాతో కలిసి తొలుత మండలంలోని ఈదులూరులో గత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వంగూరి సైదులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని ఓదార్చారు.అనంతరం అయిటిపాములలో ఇటీవల విద్యుదాఘాతానికి ఇల్లు కాలిపోయిన ఊట్కూరి నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో అయిటిపాముల ఎంపిటిసి బెల్లి మహాలక్ష్మిసుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్, బుర్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సౌకర్యం కోసం మంత్రికి వినతి

డిండి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



డిండి మండలకేంద్రానికి అంబులెన్సు సౌకర్యం లేక అనారోగ్యం సమయంలో, ప్రసవ సమయంలో,ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదా స మయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే డిండికి అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుచేయాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, నూనె అయోధ్య, దాసరి కిరణ్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నిడమనూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నిడమనూరు ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు ఒకరికొకరు కుటుంబ విశేషాలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సోమనర్సయ్య, రంజిని, అంకయ్య, పిఇటి నర్సింహ, నరేష్, శ్రీనివాస్‌చారి, అశోక్, లక్ష్మణ్, భిక్షం, యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాటంలో ఎందరో అమరులయ్యారు

### -సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య

*పోచమ్మ మైదాన్, డిసెంబరు4 ప్రభాతవార్త :*



భూపోరాటంలో ఎందరో నాయకులు అమరులయ్యారని పేదలు ఇళ్లస్థలాలు కాపాడుకోవడంతోపాటు ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన కోసం పోరాడే క్రమంలో ప్రభుత్వం నుంచి భూకబ్జాదారుల నుంచి ఇబ్బందులు తప్పవని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరపరిధిలోని మూడవ డివిజన్ పరిధిలోని పైడిపల్లి, కొత్తపేట భూపోరాట కేంద్రం వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన బహిరంగసభకు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి పైడిపల్లి కొత్తపేట గుడిసెలు వేసి వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్‌ను కట్‌చేశారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఇండ్లు, విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిదేళ్లు గడుస్తున్నా పేదలను పట్టించుకున్నపాపన పోలేదని, దేశంలోని పేదరికానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని, తాము అధికారంలోకి వస్తే విదేశాలలో ఉన్న నల్లడబ్బులు తెచ్చి ప్రతీ కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తామని బ్యాంకు అకౌంట్లు తెరిపించారని, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచినచన బీజేపీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను ఇండ్లులేని పేదలకు పంచి వారికి పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి ఐదులక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని




డిమాండ్‌చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య మాట్లాడుతూ రాబోయే రోజులలో మరిన్ని భూపోరాటాలు నిర్వహించాలని అందుకు సీపీఎం పార్టీ నిరుపేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సింగారపు బాబు, నళిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి, ఎండి.బషీర్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నూతన బోధన విధానం పిల్లలకు చదువు సులభతరం

### -తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని

*పోచమ్మ మైదాన్, డిసెంబరు4 ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ మహానగరం 24డివిజన్ మట్టెవాడ లోని గోపాలస్వామి ఆలయ పరిధిలో తెలంగాణ మొట్టమొదటి సారిగా అత్యాధునిక పద్ధతిలో నూతన బోధన విధానంతో బాంధవ స్మార్ట్‌కిడ్జ్, మైండ్, మెమోరీ, మ్యూజికల్ హబ్బును, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పులో ఇలాంటి హబ్బును ఏర్పాటు చేయడం ఎంతో సంతోకరమని, ముఖ్యంగా నిర్వాహకులైన కోమినేని రఘు, గోరంట్ల మనోహర్‌కు నూతన విధాన విద్యాబోధనను వరంగల్ తూర్పులో ప్రారంభించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే బోధన కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలను ఆప్యాంగా పలకరించి వారికి ఆధునిక బోధన ద్వారా పిల్లలకు చక్కటి భవిషనయత్ అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ తేజస్విని శిరీష, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, గోపాలస్వామి ఆలయ చైర్మన్‌తోట నవీన్, తెరాస జిల్లానాయకులు మావురపు విజయభాస్కర్‌రెడినడ, యెలుగం సత్యనారాయణ, గోరంట్ల రాజు, , శుభాకాంక్షలు తెలియచేశారు.





## జీటీఏ మండలశాఖ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

*పోచమ్మ మైదాన్, డిసెంబరు4 ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్‌జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) ఆధ్వర్యంలో నూతన వరంగల్ మండలశాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ వరంగల్ మండల కమిటీ అధ్యక్షుడిగా ఆకోజు కిరణ్, ప్రధాన కార్యదర్శిగా బి.అశోక్,కోశాధికారిగా వి.రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మహిళ అధ్యక్షురాలుగా సిహెచ్.భవాని, మహిళా కార్యదర్శిగా టి.కవిత ఎంపిక కాగా, ఎన్నుకోబడిన కమిటీ సభ్యులచే జిల్లా గౌరవ అధ్యక్షుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ దుర్గంరవి, ప్రధానోపాధ్యాఉలు, జిల్లాప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రకాష్‌గౌడ్, నూతన మండల కమిటీకి పుష్పగుచ్ఛం ఇచ్చి



## చల్లంగా చూడు పోచమ్మ తల్లి.....!!!!

### -- తనుగులలో ఘనంగా పోచమ్మ బోనాలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

చల్లంగా చూడు పోచమ్మ తల్లి అని తనుగుల గ్రామ గౌడ కులస్థులు పోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. మండలంలోని తనుగుల గ్రామంలో ఆదివారం గౌడ కులస్థుల ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను గౌడ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మూడు రోజుల పాటు జరిగే ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పోచమ్మ బోనాలను గౌడ మహిళలు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి కొత్త కుండలో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలోని మహిళలు తలపై బోనాలను పెట్టుకుని డప్పు చప్పుళ్ళతో, శివాసత్తుల పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి సన్నిధీకి చేరుకుని అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గట్టు మల్లయ్య, జక్కే రాములు, జక్కే రాజయ్య, జక్కే అశోక్, జక్కే లింగయ్య, జక్కే రవి, దొనికెల సంజీవ్, జక్కే తిరుపతి, వీరయ్య, తాళ్ళపల్లి శంకరయ్య, గౌడచెట్టి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రోశయ్య ప్రథమ వర్ధంతి

*నర్సింహులపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సిఎచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో



మండల కేంద్రంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్గీయ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం పలు ఆస్పత్రిల్లో రోగులు, వికలాంగులు, వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి బొల్లం సోమేశ్వర్, ఉపాధ్యక్షులు సోమన్న, ఇమ్మడి నాగన్న, సంఘం నాయకులు ఇమ్మడి శంకర్, మహేష్, వంగపల్లి సీతారాములు, వంగపల్లి నారాయణ, కరుణా కర్, మాశెట్టి వెంకన్న, వేణు, సంతోష్, సిఎచ్ విక్రమ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాల సంఘం కమిటీ ఎన్నిక

*నర్సింహులపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మండల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్



ఆధ్వర్యంలో పద్మశాల సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నికను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ...పట్టణ కమిటీ అధ్యక్షులుగా కొండబత్తిని జగదీశ్వర్, ఉపాద్యక్షులుగా మేకల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా పెండెం సురేందర్, కోశాధికారిగా పెండెం వెంకన్న, సహాయ కార్యదర్శిగా పాము వెంకన్నను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాల సంఘం నాయకులు పెండెం ఎల్లయ్య, యాదగిరి, ఆడెపు వెంకన్న, కొండబత్తిని సోమయ్య, వెన్నం వెంకన్న, జంజిరాల నర్సయ్య, చెన్న సాగర్, మేఖల మల్లయ్య పాల్గొన్నారు.

## నూతన ఓటర్లు నమోదు చేసుకోవాలి

*దంతాలపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామాలలో



నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారు ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తహశీల్దారు శివాణి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బూత్‌లెవెల్ సిబ్బంది, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిల్లో నియామకాలకు ధరఖాస్తులు

*గూడూరు/గంగారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

గూడూరు, గంగారం మండలాల్లో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన స్కావెంజర్లు, అసిస్టెంట్ కుక్‌ల ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మీఓ శ్రీదేవి తెలిపారు. . ఆసక్తి కలవారు తమ ధరఖాస్తులను ఈనెల 6న సాయంత్రం 4 గంటల లోపు కొత్తగూడ, గూడూరు ఎమ్మార్సీ కార్యాలయాల్లో అందజేయాలని ఎమ్మీఓ కోరారు.

# రోడ్డు మంజూరి చేయకపోతే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం: బిజెపి

*రాజపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిట్టలగూడెం గ్రామానికి కనీసం రోడ్డు ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్యం స్పష్టం అవుతోందని దారి లేక ఇప్పటికే 30 మంది పురిటిలోనే ప్రాణాలు వదిలారని, రోడ్డు ఏర్పాటు చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడంతో పాటు ఆలేరులో క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ హెచ్చరించారు. ఆదివారం పిట్టల గూడెం గ్రామస్తులు నమిల క్రాస్ రోడ్డు వద్ద నిరసన, ధర్నా, రాస్తారోకో చేస్తున్న సందర్భంగా బిజెపి పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తూ రాస్తారోకో లో బైఠాయించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లను విమర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ్రల శ్యామ సుందర్ పాల్గొని మాట్లాడుతూ.. పిట్టలగూడెం గ్రామానికి కనీస వసతులు లేక 60 కుటుంబాలు పూరి గుడిసెల్లో ఉంటూ 300కు పైగా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, పాశం భాస్కర్, తొడిమే రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు కయితి బలరెడ్డి, నేమిల గ్రామ సర్పంచ్ మేకల మమత రమేష్, నియోజక వర్గ మాజీ కన్వీనర్ కనుగంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాయకోటి రాజు వార్డ్ మెంబర్లు మంత్రి రాజు పోశం గల అశోక్ పులి జాంగిర్ సోమవారం శ్రీనివాస్ నీల శేఖర్ గవ్వల అనిల్ బాబు వెంకటేష్ రాజు గ్రామస్థులు, మరియు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

*రాజాపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం గీతా జయంతి ఉత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు, గీతా జయంతి వేడుకలు, మంత్రోచ్చారణలు చేస్తూ నిర్వహించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, బల్ల బద్రి నారాయణ, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. గణపతి పూజ కలశస్థాపన, స్థాపిత దేవత పూజలు, దేవత ఆహ్వానము, మూల మూర్తులకు అభిషేకాలు, అష్టోత్తర పూజలతో నూతన వస్త్ర అలంకరణ, వెండి ఆభరణాలు, కిరీటాల అలంకరణ జరిగాయి .గీతా పారాయణ0, మంగళహారతి, భజనలు, సంకీర్తనలతో ప్రాంతమంతా మార్మోగింది. గీతా జయంతి ప్రాశస్త్యాన్ని ఆలయ అర్చక స్వాములు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా శివాలయం ఆంజనేయ స్వామి వారి ఆలయం సమీపము నుండి నృత్యాలు చేస్తూ రామనామ సంకీర్తనతో భజనలు కొనసాగించారు. ఈ కార్య క్రమం లో పాల్గొన్న ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మర్కుకు ఆశ్రమం భావానంద స్వామి వారి విశేషాలను వివరించారు. భజనలు, సంకీర్తనలు చేయించారు. తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు, రాపోలు రామచంద్ర రెడ్డి, బిర్రు సుదర్శన్ ,బల్ల దామోదర్, బల్ల బద్రి నారాయణ ,నంగునూరి రాజు, బుడుమ సత్యనారాయణ, బెజుగం నాగ భూషణం, పెద్ది సంతోష్, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీని వాసులు, బెజుగం చంద్రశేఖర్ ,బుడుమ నిశాంత్, యశ్వంత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళహారతులతో మహిళలు స్వామి వారికి ప్రత్యేక పాటలు పాడారు. ఉప్పల మనస్విని భగ వద్గీత పారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. నగర సంకీర్తన చేపట్టారు. వచ్చే ఏడాది గీతా జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు రాపోలు రామచంద్ర రెడ్డి తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలతో పూలమాలలతో అందంగా అలంకరించారు. భగవద్గీత పుస్తకం చుట్టూ పూలతో అలంకరించడంతోపాటు 18 దీపాలను మహిళలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం .రాంబాబు**

*మోతే, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*




పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మోతే మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన సిఐటియు మోతే మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతుంటే కార్మికుల వేతనాలు మాత్రం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల కు నిర్దేశించిన పనిని మాత్రమే అప్పగించాలని, అదనపు భారాన్ని తొలగించాలని కోరారు. హమాలి, ట్రాన్స్ పోర్టు ,కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల దారి మలిన సంక్షేమ నిధిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . కార్మికులందరికీ ఈ ఎఫ్ ,పీ ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. మహాసభకు ముందు సిఐటియు జెండాను గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు అధ్య క్షతన జరిగిన ఈ మహాసభ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగా రాధాకృష్ణ ,సిఐటియు జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు దుశర్ల మల్లయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాంపాటి శ్రీను ,నాయకులు పరశురాములు, శ్యామ్ ,కక్కిరేణి సత్య నారాయణ, కునీ చం గోపయ్య, కిన్నెర పోతయ్య, సోమ గాని మల్లయ్య, బిక్షం, రాములు, పొడపంగి లక్ష్మీనారాయణ, తుమ్మ కొమ్మ అక్కులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే లక్ష్యాన్ని సాధించవచ్చు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

యువకులు, ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న విద్యార్థులు నిరంతరం సాధన చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కంచర్ల మానస ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఈవెంట్స్ ట్రయల్స్‌లో భాగంగా పురుషుల రన్నింగ్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. నిపుణులతో పోలీస్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే యువకులకు శిక్షణ ఇప్పించారు. అనంతరం వారికి ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మైనం శ్రీనివాస్, గోనారెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, గోగుల శ్రీనివాస్‌యాదవ్, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, పాశం సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజపేటలో నగర సంకీర్తన

*రాజాపేట ,డిసెంబర్ 4 ప్రభాతవార్త*



ఏకాదశి ఆదివారం మర్కుకు భావానంద స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో శతకోటి రామనామార్చన కార్యక్రమంలో భాగంగా రాజాపేట శాఖ వారు నగర సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ కృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా శివాలయం ఆంజనేయ స్వామి వారి ఆలయం సమీపము నుండి నృత్యాలు చేస్తూ రామనామ సంకీర్తనతో భజనలు కొనసాగించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మర్కుకు ఆశ్రమం భావానంద స్వామి వారి విశేషాలను వివరించారు. భజనలు, సంకీర్తనలు చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు, రాపోలు రామచంద్ర రెడ్డి, బిర్రు సుదర్శన్ ,బల్ల దామోదర్, బల్ల బద్రి నారాయణ ,నంగునూరి రాజు, బుడుమ సత్య నారాయణ, బెజుగం నాగభూషణం, పెద్ది సంతోష్, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్ ,బుడుమ నిశాంత్, యశ్వంత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. నగర సంకీర్తన చేపట్టారు.

# ఘనంగా లొడంగి గంగాధర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైయస్ షర్మిల**

*సూర్యాపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

వైఎస్ఆర్ టిపి పార్టీ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ లొడంగి గంగాధర్ యాదవ్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో జన్మదిన వేడుకలను హైదరాబాదులో లోటస్ పాండ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ జలయజ్ఞం సృష్టి కర్త వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన రాజన్న సంక్షేమ పాలన వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో మాత్రమే షర్మిల తోనే సాధ్యమౌతుందని రాజన్న సంక్షేమ పాలన సాధనకు మొక్క వోని అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని, వైఎస్సార్ టిపీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. వైయస్ఆర్ టిపీ కి ప్రత్యర్థులు ఎలాంటి అవరోధాలు కల్పించినా సైనికుల్లా పని చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపీ రాష్ట్ర నాయకులు గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ వాడుక రాజగొపాల్ ,భక్తుల ఉదయ్ రాజ్ ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జిల్ల పల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో భక్తజన సందోహం

## స్వామి వారికి లక్ష పుష్పార్చన

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం ఏకాదశి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్ లలో భక్తులు ధర్మ దర్శనంలో నాలుగు గంటల పాటు విఐపి దర్శనంలో రెండు గంటలపాటు వేచి ఉన్నారు. ఏకాదశి ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన ఆలయంలో ముఖమండపంలో స్వామి అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో అర్చకులు అష్టోత్తర పూజలు చేశారు. భక్తుల అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు.